VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

విశాలాంధ్ర

7 సంపుటి] విజయవార * మార్చి 17 1959 * మంగళవారం [సంచిక 354

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

ఢిల్లీలో వచ్చేసంవత్సరం ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనశాల ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 16

వచ్చే సంవత్సరం ఢిల్లీలో ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనశాల ఏర్పాటుచేయాలని భారతప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆలోచిస్తున్నదని వాణిజ్య పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర నేడు లోక్‌సభలో చెల్లడించారు.

"పాకిస్తాన్‌లో అమెరికా రాకెట్ కేంద్రాలు లేవు"

అమెరికా రాయబారి హామీ

న్యూఢిల్లీ, మార్చి 16

పాకిస్తాన్‌లో అమెరికా రాకెట్ కేంద్రాలున్నవనే మాట సత్యంకాదని భారతదేశంలోని అమెరికా రాయబారి భారత ప్రభుత్వానికి తెలియజేశారు.

ఈ విషయం నేడు ప్రధాని నెహ్రూ లోక్‌సభలో చెల్లడించారు.

అభివృద్ధిపన్ను ను ఐదేళ్లపాటైనా ఆపమని ఎాజీమంత్రి విజ్ఞప్తి

పంజాబు ముఖ్యమంత్రికి ప్రముఖ కాంగ్రెసు నాయకుడు సర్దార్ హరిచరణసింగ్ లేఖ

ఇప్పటికి మొత్తం 12 వేలమంది రైతుల్ని కారాగారాల్లో బంధించినట్లు వర్తమానం

చండీఘర్, మార్చి 15

పంజాబ్ ప్రభుత్వం ప్రస్తుతం తెలపెట్టిన అభివృద్ధి పన్నును "కనీసం" అయిదు సంవత్సరాలపాటైనా వాయిదా వేయవలసిందిగా ప్రముఖ పంజాబ్ కాంగ్రెసు నాయకుడు, మాజీ రెవెన్యూమంత్రియైన శ్రీ సర్దార్ హరిచరణసింగ్ ముఖ్యమంత్రి కైరాన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఈ సత్యాగ్రహ ఘండన్నంలో ఇప్పటికి మొత్తం 12 వేలమంది రైతుల్ని అరెస్టుచేసి జైళ్ళలో బంధించారు.

అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా పంజాబు రైతాంగ పోరాటాన్ని అణచేందుకు ప్రభుత్వం అవలంభించిన విధానం విఫలమైనట్లేనని యిక్కడి విమర్శకులైన పరిశీలకులద్వారా తెలియవస్తోంది. యిక్కడ ఇటీవల జరిగిన అనేక ఘటనలు ఈ అభిప్రాయాన్నే ధృవీకరిస్తున్నాయి.

పంజాబు ప్రభుత్వం తలపెట్టిన "అభివృద్ధి పన్ను"ను కనీసం అయిదు సంవత్సరాల పాటైనా వాయిదా వేయాలని ప్రముఖ పంజాబ్ కాంగ్రెస్ నాయకుల్ను, మాజీ రెవెన్యూ మంత్రి దైన శ్రీ సర్దార్ హరిచరణ సింగ్ ముఖ్య మంత్రి శ్రీ కైరాన్‌కు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పన్ను విధానాన్ని ప్రభుత్వం తలపెట్టినప్పటినుంచి జరిగిన కొన్ని ఘటనలను ప్రస్తావిస్తూ ఆయన, ఈవిషయంలో కాంగ్రెసు పార్టీ విధానాల్ని పునఃపరిశీలించుకోవాల్సిన అవసరం వుందని చెప్పారు. ప్రభుత్వం పన్నుకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాన్ని ఆణచివేయవచ్చుగాని, రాష్ట్రంలోని అసంఖ్యాక రైతాంగ ప్రజల ఆదరాన్ని, సానుభూతిని అది కోల్పోవడమే అవకాశం వుందని శ్రీ సింగ్ అన్నారు.

ముఖ్యమంత్రికి చరణసింగ్ లేఖ

ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో శ్రీ సర్దార్ హరిచరణసింగ్ యింకా ఈ క్రింది విషయాలు ప్రస్తావించారు.

"ప్రస్తుతానికి వ్యవసాయోత్పత్తి మూడ్డామా తగినంతగా పెరగలేదు. పోసి భాక్రానంగల్ ప్రాజెక్టు ప్రయోజనమూ ఇంతవరకూ రైతాంగం అనుభవంలోకి రాలేదు. ఇట్టి సమయంలో అభివృద్ధిపన్నును వెల్లించవలసిందిగా రైతాంగాన్ని ఒప్పించడం సాధ్యం కానిపని" అన్నారు. ఇటీవల వరదలు, వాగులవల్ల రైతులు విపరీత నష్టానికి గురైనారని, చుక్కలంటుతున్న ధరల దృష్ట్యా పన్నులభారాన్ని వారిపై మోపడం తగదనీ, పన్నులను వాయిదా వేసుకోవాలని కూడా చరణసింగ్ ముఖ్యమంత్రిని కోరారు. "అయితే అభివృద్ధిపన్నును విధింపుకు తాను మాత్ర ప్రాయంగా అంగీకరిస్తున్నానని ఆయన తమ లేఖలో తెలిపారు.

కాంగ్రెసు శాసనసభ్యుల అందోళన

జలంధర్, లూధియానా, సాంగ్రూర్, భాలుంచా, పాటియాలా జిల్లాల నియోజకవర్గాలనుండి రాష్ట్ర శాసన సభకు ఎన్నికైన అనేకమంది కాంగ్రెస్ శాసన సభ్యులు ఈ విషయమై మొన్న బుధవారంనాడు యిక్కడ జరిగిన కాంగ్రెసు శాసనసభ పార్టీ సమావేశంలో ప్రస్తావనకు తెచ్చారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో కాంగ్రెసు పట్ల బలమైన వ్యతిరేకతను క్షీణించి పోతున్నందుకు వీరు చాల ఆందోళనను, ఆతురతను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. "అభివృద్ధి పన్ను"కు సంబంధించిన బిల్లు వచ్చే వారం శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు ఈ విషయమై విపులంగా చర్చించవచ్చునని ముఖ్యమంత్రి చెప్పినట్లుకూడా తెలుస్తోంది.

గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి ప్రభుత్వ చర్యను బలపరుస్తూ అందుకు ఏజిండి.

న్యాయవిచారణ జరపాలి

న్యూఢిల్లీ, మార్చి 15

ఇటీవల పంజాబులో అభివృద్ధిపన్ను విధింపుకు వ్యతిరేకంగాసాగిన సైతాంగ పోరాటం సందర్భంలో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని నేడిక్కడ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభ కోరింది.

అభివృద్ధిపన్ను విధింపు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునే నిమిత్తమై పంజాబు ప్రభుత్వం సైతాంగ నాయకులతో సంప్రదింపులు ప్రారంభించాలని సభవారు విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో పార్లమెంటు సభ్యులు అఖిల భారత కిసాన్ సభాధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీమతి రేణు చక్రవర్తిగారలు ఉపన్యసించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించకుండానే అభివృద్ధి పన్నును సైతాంగంపై రుద్దుతున్నందుకు ఖద్దా ప్రభుత్వ స్వామిక వ్యతిరేక చర్యలని వీరు విమర్శించారు.

పంజాబు ప్రభుత్వం అక్కడి శాసనసభలో కాకుండా, పన్నుకు వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల్ని కూడా ఖాతరు చేయకుండా ఆర్డినెన్సు ద్వారా ప్రజలపై రుద్దిందని వారు ఆక్షేపించారు.

న్యాయవాదుల విజ్ఞప్తి

ఇక్కడి హైకోర్టు న్యాయవాదుల సంఘానికి చెందిన 30 మంది న్యాయవాదులు, సైతాంగ ఉద్యమాన్ని అణచడంలో ఉద్యోగులు తీవ్రచర్యలకు దిగవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఒక సంయుక్త ప్రకటన జారీచేశారు. శాంతియుత పరిష్కారానికై ఉద్యమ నాయకులు ప్రభుత్వంతో సంప్రదింపులు పాగించాలనికూడా వీరుకోరారు.

కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీమతి రేణు చక్రవర్తిగార్లు ఏ. పి. ఏ. బిలేఖరితో మాట్లాడుతూ, మేప్యూర్ గ్రామంలో నేటికీ పోలీసులు తిష్ట వేసే వున్నారని, జలంధర్ జిల్లాలోని ప్రధాన ఉద్యమకేంద్రాలలో సైతాంగాన్ని భయపెట్టేందుకుగాను పోలీసులు ఎడతెరిపి లేకుండా తిరుగుతున్నారని చెప్పారు.

ఇదిలావుండగా, అభివృద్ధి పన్ను వ్యతిరేకోద్యమంలో పాల్గొంటున్న అనేకమంది సత్యాగ్రహుల సంఖ్యాపై ఇటీవల ఘనాయ 12 వేలకుపైగా చేరుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.

భారత రాష్ట్రపతికి కాంబోడియా స్వాగతం

ఫ్నామ్‌పెన్ మార్చి 15

భారతరాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ తన ఇండోచైనా రాష్ట్రాల పర్యటన సందర్భంలో నేడిక్కడికి వచ్చినప్పుడు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం లభించింది.

శతాబ్దాలుగా భారత - కాంబోడియాల మధ్య సెలకొన్న సాంస్కృతిక సంబంధాలను రాష్ట్రపతి రాక ప్రతిబింబించింది.

రాష్ట్రపతి ఇండోచైనారాష్ట్రాలలో పన్నెండు రోజులపాటు పర్యటిస్తారు. కాంబోడియా స్వాతంత్ర్యం పొందిన తరువాత ఒకదేశాధినేతిక్కడికిరావడం ఇదేప్రథమం. రాష్ట్రపతి "రాజహంస" విమానంనుండి దిగిదిగడంతోనే విమానాశ్రయంలో సుమిగూడివున్న కాంబోడియన్లు, చైనా, వియత్నాం, కొంతమంది భారతీయ పౌరులు ఆయనకు ఘనస్వాగత మిచ్చారు.

ఫ్నామ్‌పెన్ నగరంలోని దేవాలయాలలో నివసిస్తున్న 200 మంది భారతీయులు రాష్ట్రపతిపై పుష్పవర్షం కురిపించారు.

విమానాశ్రయంలో రాష్ట్రపతికి కాంబోడియా రాణి, ప్రధాని నయుదమ్ సిహనూక్, తదితర మంత్రి వర్గసభ్యులు, వివిధ దౌత్య ప్రతినిధులూ స్వాగతమిచ్చారు.

ఆ తరువాత రాష్ట్రపతివిమానాశ్రయం, సైనికవందనం స్వీకరించారు.

రాష్ట్రపతికి స్వాగతం పలుకుతూ కాంబోడియా ప్రధాని, ప్రపంచ చరిత్రలో ప్రస్తుత క్లిష్టదశలో ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాల అవసరాన్ని నొక్కి చెప్పారు. కాంబోడియా ప్రజలు భారతదేశ మార్గదర్శకత్వంకోసమూ, ఉత్సుకత కోసమూ ఎదురుచూస్తున్నారన్నారు. ప్రధాని నెహ్రూ వంటి ఉత్తమ రాజనీతిజ్ఞునితో సంబంధంవల్లనే తాను సంఘటనల, మానవుల స్వభావాల్ని విస్పష్టంగా చూడడం వీలుపడుతున్నానన్నారు.

రాష్ట్రపతి, ప్రధాని ప్రసంగానికి సమాధానమిస్తూ తనకు ఘనస్వాగత మిచ్చిన కాంబోడియా ప్రజలకు ప్రత్యేకవందనాలు తెలిపారు. తన ఉభయదేశాల మధ్య యుగయుగాలుగా సెలకొన్న సాంస్కృతిక సంబంధాలు - కళలు, తదితర వృత్తులలో ఉభయత్రా ఒకరి భావాల్ని ఒకరికి ప్రకటించుకోవడానికి బాగా తోడ్పడ్డాయన్నారు. అలాగే యిక ముందుకూడా ఉభయదేశాలమధ్య సెలకొనసున్న నూతన సంబంధాలుకూడ గత సంబంధాలకలసికే ఫలవంతం కావడమే కాదు, శాంతిస్థాపనకు, యితర దేశాలతో సత్సంబంధాలను సెలకొల్పుకోడానికి ఉపయోగకరంగా వుండగలవని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అన్నారు.

మత్స్య పారిశ్రామికులకు ట్రైనింగ్ కళాశాల

హైదరాబాద్, మార్చి 16

మత్స్య పారిశ్రామికులకు ఒక ట్రెయినింగ్ కళాశాల స్థాపించబడిందనీ, వీరికి ఇందులో నడిచే పడవలను నడపటం మొదలగు విషయాలలో శిక్షణ ఇవ్వబడుతున్నదని వ్యవసాయశాఖా మంత్రి, శ్రీ పి.వి. రాజేశ్వరరావు నేడు శాసన సభలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

కాకినాడలో పడవలు నిర్మించే ఒక చిన్న కర్మాగారం నిర్మించడానికై రాష్ట్రప్రభుత్వం ఒక పథకం మంజూరు చేసిందనీ, దీనికి ఏకేటా 6,8500 రూపాయలు ఖర్చవుతాయనీ మంత్రిగారు తెలియజేశారు. మొదటి సంవత్సరం 60 పడవులు నిర్మించబడుతాయని మంత్రిగారు తెలియజేశారు. (వి. వి.)

లేబర్ పార్టీతో సుస్లోవ్ ప్రభృతుల సంభాషణలు

లండన్, మార్చి 15

బ్రిటన్‌లో ప్రస్తుతం సుప్రీం సోవియట్ విదేశాంగ వ్యవహారాల సమితి అధ్యక్షుడు ఎమ్. ఎ సుస్లోవ్ నాయకత్వాన పర్యటిస్తున్న రష్యన్ ప్రతినిధివర్గం లేబర్ పార్టీ నాయకులైన హగ్ గైట్ స్కెల్, అనూరిన్ బెవాన్, లేబర్ పార్టీ జాతీయ కార్యవర్గ విదేశాంగ వ్యవహారాలశాఖ సభ్యులతోను సంభాషణలు జరుపుతారు.

ఈ సంభాషణల్లో బ్రిటన్, సోవియట్ దేశాలకు ప్రయోజన కరమైన సమస్యలు, సోవియట్ పార్టీ, బ్రిటిష్ లేబర్ పార్టీలకు చెందిన సమస్యలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 15

నాగపూర్ తీర్మానాన్ని అనులు జరపడానికి ప్రభుత్వచర్యగా వ్యవసాయోత్పత్తిని అధికంచేయడం, సేవా సహకారసంస్థల్ని సెలకొల్పే విషయమై అధికతర ప్రాముఖ్యతనివ్వాలని కాంగ్రెసు కార్యవర్గం నేడు నిర్ణయించింది. కార్యవర్గం నేడు ఆరుగంటల పాటు సమావేశమైంది.

శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన జరిగిన ప్రభుత్వ కార్యవర్గ సమావేశం ఇదే సమావేశానికి వచ్చిన ప్రత్యేక ఆహ్వానితులలో ప్రధాని నెహ్రూ, ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ, పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్‌లు వున్నారు.

వ్యవసాయోత్పత్తిని అధికంచేయడం, సర్వీసు సహకారసంస్థల్ని ఏర్పరచడం - ఈరెండు సమస్యలకు అధిక ప్రాముఖ్యత నివ్వవలసిందిగా కాంగ్రెసు కార్యకర్తల్ని, కాంగ్రెసు సంస్థని కోరాలని కార్యవర్గం భావించిందని, ప్రధానకార్యదర్శి శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

భూసంస్కరణలకు సంబంధించిన అనేక సమస్యల పయినా, సహకార ఉపాధ్యక్షులు తొలిసారిగా శాంతినగర్ సంస్థ నొకదాన్ని నెలకొల్పే అవకాశాన్ని గూర్చి కార్యవర్గం చర్చించింది. కాని యీ విషయమై యింకా ఎట్టి నిర్ణయమూ తెలియలేదు.

ద్విపక్ష సైనిక ఒప్పందాలు

రష్యాతేగాకుండా, ఆసియా దేశాలన్నింటికి ప్రమాదకరమని ముఖిద్దినోవ్ హెచ్చరిక

శ్రీనగర్, మార్చి 15

కాశ్మీర్ భారత రిపబ్లిక్‌లో అంతర్భాగమేనన్న సోవియట్ అభిప్రాయాన్ని సోవియట్ విదేశీ వ్యవహారాల సహాయమంత్రి ముఖిద్దినోవ్ తెలియజేశారు.

పాకిస్తాన్, టర్కీ, ఇరాక్‌లతో ఇటీవల అమెరికా కుదుర్చుకున్న ద్విపక్ష సైనిక ఒడంబడికలు, ఆగ్నేయాసియా కూటమి, తదితర కూటములద్వారా దురాక్రమణ ఉద్దేశాలున్నట్టువంటివని అన్నారు. ఇవి ఒక్క సోవియట్‌కు వ్యతిరేకంగానేకాదు, శాంతి కాముక ఆసియా దేశాలైన ఇండియా, బైసా, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, అరబ్ రిపబ్లిక్, ఇండోనేషియా దేశాలకు వ్యతిరేకంగా ఉద్దేశించబడ్డవేనన్నారు.

"కాశ్మీర ప్రజలు శాంతిని వాంఛిస్తున్నారు. భారత రిపబ్లిక్‌లోని ఇతర జాతుల లాగానే వారు కూడా ఆర్థిక సాంఘిక వాభివృద్ధికి కృషిచేస్తున్నారు" అని ఆయన అన్నారు.

శ్రీనగర్ మునిసిపాలిటీవారు ముఖిద్దినోవ్ ప్రతినిధి వర్గానికి నేడు పౌర సన్మానం జరిపారు. సన్మాన నానికి

అభివృద్ధిపన్ను బిల్లును మార్చే పక్షంలో ఉద్యమ విరమణ

ఢిల్లీకి తీసుకువచ్చి విడుదలచేసిన పిమ్మట శ్రీ గోపాలన్ పత్రికా గోష్ఠి

న్యూఢిల్లీ, మార్చి 15

శుక్రవారంనాడు సంజాబులో అరెస్టుచేసిన శ్రీ గోపాలన్‌ను ఢిల్లీకి తీసుకొచ్చి నిన్న వదలివేశారు. పంజాబ్‌లోని అభివృద్ధి పన్ను బిల్లును యీ నెల 21 వ తేదీన రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే ముందు కిసాన్‌సభ నాయకులతో సంప్రతించి, వారికి అంగీకార యోగ్యంగా వుండేట్లు మార్చిన పక్షంలో కిసాన్ సభ సత్యాగ్రహోద్యమాన్ని విరమించగలదని అఖిల భారత కిసాన్‌సభ అధ్యక్షులు శ్రీ ఎ కె. గోపాలన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

ఆయన పంజాబు రాష్ట్రంలో ప్రవేశించరాదన్న నిషేధాజ్ఞలు అలాగే వున్నాయి.

శ్రీ గోపాలన్ పత్రికలవారితో మాట్లాడుతూ, అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా కిసాన్‌సభ ప్రారంభించిన ఈ ఉద్యమం సందర్భంలో తొమ్మిదిమంది చనిపోయారనీ, 12 వేలమంది అరెస్టు చేయబడ్డారనీ తెలిపారు. ఈ ఆందోళనను ఆణచివేద్దామనే ఉద్దేశ్యంతో సైతాంగంపై పోలీసులు క్రూర నిర్బంధ విధానాన్ని కొనసాగించుతున్నారని చెప్పారు

రెండు మూడు రోజుల్లో కిసాన్‌సభ కార్యవర్గం ఇక్కడ సమావేశమై సమీక్షించి తదుపరి కార్యక్రమాన్ని నిర్ణయిస్తుందనీ, ఈ సమావేశంలో ఉత్పన్నమైన పరిస్థితులను గురించి చర్చించగలదన్నారు. పంజాబు రాష్ట్రంలో ప్రవేశించరాదంటూ తనపై రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఆంక్ష రాజ్యాంగవిరుద్ధ మనీ, సమంజసమా కాదా అన్నవిషయాన్ని గురించి ఈ లోపున తాను న్యాయవాదులను సంప్రతించి తగు నిర్ణయానికి రానున్నానని కూడా శ్రీ గోపాలన్ తెలిపారు.

అభివృద్ధి పన్ను విధించిన పద్ధతిని గురించి శ్రీ గోపాలన్ వివరిస్తూ, ఇంకా జరిగినప్పటికీ ఈ పథకంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాన్ని సంప్రతించి బిల్లులో తగు మార్పులు చేసి రైతుల కోర్కెలను మన్నించవచ్చునని శ్రీ గోపాలన్ సూచించారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఈ విషయంలో తగుసలహా ఇవ్వగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

రైతులకు న్యాయం కలిగించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ సమస్యపై ఒక పరిష్కారానికి రాదలిస్తే, కిసాన్ సభ ఎలాంటి ప్రతిష్టంభనలకూడా కుండా పరిష్కారానికి సహాయపడగలదని ఆయనన్నారు. అలాగే ప్రభుత్వంకూడా అనవసర ప్రతిష్టంభనలకూడుకుండా రైతుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని సహృదయతో దృక్పథంతో పరిష్కరించేందుకు సంసిద్ధం కావాలని శ్రీ గోపాలన్ విజ్ఞప్తి చేశారు.

కేంద్ర, కేరళ ప్రభుత్వాలు నిర్ణయించిన అసెంబ్లీ స్థానాల విస్తీర్ణంపట్ల ఆయా ప్రభుత్వాలు పునఃపరిశీలించాలని కొచ్చిన్ ధార్మ్యవ్యాపాదులు కోరారు.

కలకత్తాలో కార్మికుల సమ్మె

కలకత్తా మార్చి 15

తమ డిమాండ్లను అంగీకరించనందుకు నిరసనగా కలకత్తా చేపు కార్మికులు నేటి ఉదయం పాల్గుగంటలపాటు హఠాత్తుగా పనిని నిలుపుదల చేశారు.

ఉత్తర ప్రదేశ్‌లో ఈనెల 15 వ తేదీన స్వపరిపాలన లభించింది.

వేలూరు

గుంటూరుజిల్లా వేలూరు గ్రామంలో ఫిబ్రవరి 5, 6, 7 తేదీలలో గ్రామ సర్వోదయుల ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహింపబడింది. అలాగే సొలస గ్రామంలో ఫిబ్రవరి 20, 21, 22 తేదీలలో సర్వోదయ శిబిరం నిర్వహింపబడింది.

కర్రలు, గొడ్డళ్ళతో కాంగ్రెసువారి దాడి

పత్తికొండ తాలూకా గుండ్లకొండలో

పత్తికొండ, మార్చి 15

కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకా దేవనకొండ ఫిర్కా గుండ్లకొండ గ్రామంలో చనుమాతి నారాయణఅనే వ్యక్తిపై కాంగ్రెసు వాదులు కర్రలు, గొడ్డళ్ళతో దాడిచేసి, తీవ్రంగా గాయపర్చారు.

కొట్టివ తర్వాత నారాయణ బంధువులను పర్చరకు రానివ్వకుండా, పోలీసులు బెదిరింత వరకూ అతనిచుట్టూ కూర్చున్నారు. పోలీసులు అతన్ని ఆస్పత్రిలో చేర్పించారు.

ఈ నెల 8 వ తేదీ ఈ దాడి సంఘటన జరిగింది. నారాయణ తన చెనిమద్దకు పోతూవుండగా కాంగ్రెసు వాదులు రామిరెడ్డి, శివారెడ్డిగార్లు అనుచరులు వీడుగుడు దాడిచేశారు. వారి పేర్లు ఇవి: కొట్టాల దస్తగిరి, కొట్టాల నాగప్ప, కొట్టాల లక్ష్మన్న, నారాయణ, పెద్ద రామమూర్తి, చిన్న రామమూర్తి, నాగన్న.

రామిరెడ్డి, శివారెడ్డిగార్లు తమ కనుసన్నలలో మెలగనివారిని, తమ దోపిడీ విధానానికి వ్యతిరేకత తెలిపినవారిని ఈవిధంగా హింసిస్తున్నారు.

తాలూకాలోని ముఖ్య కాంగ్రెసు నాయకులు, జిల్లా కాంగ్రెసు వాదులందరు వీరి ఆగడాలకు వంతపాడుతున్నారు. పత్తికొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు శ్రీ హనుమంతురెడ్డిగారికి వీరు అల్లుళ్లు తిమ్మక్కు అవుతారు.

ఈ దాడిని హింసాకాండను గురించి పోలీసులకు ఫిర్యాదు చేసుకోవడానికి వెళ్ళిన వారిపై కూడా పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీమతి రేణు చక్రవర్తి, శ్రీ పున్నూస్ గార్లపై కూడా నిషేధాజ్ఞలు

చండీఘర్, మార్చి 14

పంజాబు ప్రభుత్వం అఖిల భారత కిసాన్‌సభ అధ్యక్షులైన శ్రీ ఎ. కె. గోపాలన్‌పైకేగాక మరో యిద్దరు కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు సభ్యులైన శ్రీమతి రేణు చక్రవర్తి, శ్రీ పి. టి. పున్నూస్ గార్లపైకూడా పంజాబునుండి వెంటనే వెళ్ళిపోవాలని నిషేధాజ్ఞలను జారీచేసినట్లు తెలుస్తోంది.

ఈ నిషేధాజ్ఞలను అందించేందుకు ప్రభుత్వం పత్యేకంగా ఒక దూతను లూధియానా జిల్లాలోని మెర్కాలన్ గ్రామానికి పంపించారు. కాని అతను వెళ్ళేటప్పటికి వారు అక్కడనుండి వెళ్ళిపోయారు.

పార్లమెంటు సభ్యుని అరెస్టు

చండీఘర్, మార్చి 14

అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా సత్యాగ్రహాన్ని జరిపిస్తుండుకు కిసాన్ సభ నాయకుడు, పార్లమెంటుసభ్యుడూ అయిన చూమర్ ప్రభాకర్‌సింగ్‌ను పంజాబు పోలీసులు అరెస్టు చేశారు.

మార్కెట్ కమిటీ ఎన్నికలు

ఇంకా ఎన్నిక కాని 1,000 మంది

మార్కెట్ కమిటీ ఎన్నికలు ముగిసి ఇప్పటికి 3 నెలలు గడిచాయి. ఇంకా 1,000 మంది ఎన్నిక కాలేదు. ఎన్నిక కాని వారిలో ఎక్కువమంది ఎన్నికలలో ఓడిపోయినవారే. ఎన్నికలలో ఓడిపోయినవారు ఎన్నిక కాకపోవడం ఏమిటి? అని ఆశ్చర్యపడకండి

విశాలాంధ్ర

మంగళవారం 17-3-1959

పత్రికా స్వాతంత్ర్యంపై దాడి

సరిహద్దునవున్న పైనిక నియంత అయూబ్‌ఖాన్ గాలి సోకిందో ఏమో! పంజాబు రాష్ట్రం నలుమూలలా నేడు సైనికపాలన ప్రచండంగా సాగుతోంది. అభినవ్యుద్ధినవున్ను ధరించలేమని ఆందోళనచేస్తున్న 12 వేలమంది రైతు సత్యాగ్రహులను ఇప్పటికప్పుడే పంజాబు ప్రభుత్వం జైల్లోపెట్టింది. అనేక చోట్ల లారీఛార్జీలు, కాల్పులు విచ్చలవిడిగా .సాగుతున్నాయి. అమాయకులైన స్త్రీలు, పురుషులు, నృత్తులు కొందరు యిప్పటికే తుపాకి గుళ్ళకు బలి అయ్యారు. గ్రామాలకు గ్రామాలపై దాడిచేయడం, రైతుల ఇళ్ళలో జొరబడి దొరికిన వస్తువులన్నిటినీ ధ్వంసంచేయడం మున్నగారంగా సాగిపోతోంది. ఒక్క-మాటలో చెప్పాలంటే నేటి పంజాబు దృశ్యం 1948-50 నాటి ఆంధ్రదేశ పరిస్థితుల్ని గుర్తుచేస్తూన్నది. ఈ దౌష్ట్యాన్నంతటినీ దాచిపెట్టేందుకు అనునిత్యం కమ్యూనిస్టు దినపత్రిక "నయా జమానా" గొంతు నులమడానికి ప్రభుత్వంపూనుకున్నది.ఆపత్రిక సంపాదకుల్నీ, సహాయసంపాదకుల్నీ మొత్తంగా అరెస్టు చేసింది.

రైతుపోరాటాన్ని అణచాలనే మొండిపట్టుదలతోనున్న పంజాబు ప్రభుత్వానికి సరిహద్దున ప్రమాదకర పరిణామం చెందుతున్న పాకిస్తాన్ పరిస్థితులు పట్టలేదు. కాంగ్రెసు, కమ్యూనిస్టు, అకాలీతెడాలతో నిమిత్తం లేకుండా దినదినం ఉధృత రూపం దాల్చుతున్న వ్యవసాయ రైతుపోరాటం సైనిక సత్యం, న్యాయం వున్ననీ, ఆపోరాట శక్తులతో రాజీపడటమే ఉచిత మనీ నేటికీ పంజాబు ప్రభుత్వానికి తోచడంలేదు. చివరకు రాజ్యాంగరీత్యా దేశమంతటా పర్యటించడానికి పార్లమెంటు సభ్యునికిగల ప్రాథమిక హక్కును కూడా తిరస్కరించి శ్రీ ఎ. కె గోపాలన్‌ని అరెస్టుచేసి, రాష్ట్రం వెలుపలికిచేర్చి విడుదలచేసింది. రాజ్యాంగచట్టం యిచ్చిన పత్రికా స్వాతంత్ర్య రక్షణను భగ్నంచేసింది.

ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించిన పాలకులు ఎప్పుడూ సమస్యను పరిష్కరించలేదు. రైతుల న్యాయమైన హక్కులను గుర్తిస్తేనే ఏ పాలకులకైనా భవిష్యత్తులో ప్రయోజనం వుంటుంది.

దేశంలోనేగాదు, ప్రపంచంలోనే గొప్పవైన కట్టడాల్లో ఒకటి భాక్రానంగల్ ప్రాజెక్టు. దేశదేశాల నుండి వచ్చిన ప్రముఖ రాజ్యాంగవేత్తలకూ, అతిథులకూ ఆప్రాజెక్టును సగర్వంగా చూపుతున్నాం. కాని అదే ప్రాజెక్టు ప్రయోజనాన్ని పొందనలసిన 9 జిల్లాల పంజాబు రైతాంగం బక్కుమ్మడిగా అభివృద్ధిపన్నుపై అసంతృప్తిని వెల్లడిస్తుంటే, వారిగోడు వినిపించుకోక పోవడం గర్వకారణంగా వున్న ప్రాజెక్టునుఅప్రతిష్ఠపాలు చేయడమే అనిపిస్తుంది.

ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోలేక యిప్పటి నరకు భూస్థానంలో పున్న పైతాంగంపై హెచ్చు సోను నీటితీపువ్వా,సక్ఛార్జీ,సెస్సులూ నసూలు చేస్తున్నది చాలక ఇంకా ప్రాజెక్టు పెట్టుబడిని కూడా వారినుండే గుంజుకోనూడటం దారుణం. మొత్తం జాతీయాదాయం నుండి, వెనకబడినవారికి తోడునంటి సదుపాయాలు జరగాలి. ఆన్యాయమైన కోర్కె-నే పంజాబురైతులు కేంద్ర ప్రభుత్వాన్నీ, రాష్ట్ర ప్రభుత్వాన్నీ కోరుతున్నారు.

ఈ విషయంలో పంజాబు ప్రభుత్వం అనుసరిస్తున్న అనుచిత వైఖరి,నిర్బంధవిధానం గర్హనీయమైనవి. రాజ్యాంగచట్టం మిచ్చిన హక్కు-లను భగ్నపరిచి పార్లమెంటు సభ్యులపై నిషేధాజ్ఞలు పెట్టడాన్ని, పత్రికా సంపాదకులందర్నీ జైళ్ళలో కుక్కి ప్రతిపక్షవాణిని నోక్కడాన్ని ప్రజలంతా ఖండించాలి. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వమైనా సముచిత వైఖరినిప్రదర్శించాలి.

అమెరికా మందులకంపెనీతో భారత ప్రభుత్వ ఒప్పందం

లోక్‌సభలో శ్రీ మనూభాయిషా సమర్థనపై మేజర్ జనరల్ సోఢీ నిశితవిమర్శ

న్యూఢిల్లీ, మార్చి 16

అమెరికా మందుల కంపెనీయైన "మెర్క్స్"తో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందంలోని ప్రధానాంశాలను కేంద్ర పరిశ్రమల మంత్రి మనూభాయిషా భూత్రిగా విస్మరించిమాట్లాడారని, ఈ అంశాలను బయట పెట్టినట్లయితే ఈ ఒప్పందం ఎంతటి జాతీయ వ్యతిరేకమైనట్టిదో బోధపడుతుందని ప్రభుత్వపైద్యుడు శ్రీ మేజర్ జనరల్ సోఢీ బి. పి. ఎ. విలేఖరికికిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఈ ఒప్పందం విషయమై గతవారం లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చ జరిగిన విషయం పాఠకులకు విదితమే. చర్చ సందర్భంలో కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయిషా అమెరికా కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని సమర్థించిన విషయం కూడా పాఠకులకు తెలిసివుండే. ఈ ఒప్పందం ప్రకారం "ట్రైక్లోమైసిన్" అనే మందు ప్రభుత్వాధ్వర్యంక్రిందనున్న "హిందుస్థాన్ ఏంటీ-బైయాటిక్స్"లో తయారుచేస్తారు.

అమెరికన్ సంస్థకు 30 నుండి 40 లక్షల వరకు రాయల్టీ క్రింద చెల్లించాల్సి వస్తుందని శ్రీ మనూభాయిషా చెప్పిన లెక్కలు చాలా తక్కువ అంచనా అని మేజర్ జనరల్ సోఢీ విమర్శించారు. అప్పటికికూడా గతవారమిద (లోక్‌సభ) మంత్రి నమ్మకం చూపలేదని, ఈ మొత్తాన్ని డాలర్లలో చెల్లించాల్సి వస్తుందనికాని, కంపెనీ లాభాల్లపై ఆదాయపుపన్నును మినహాయించామనికాని ఆయన బయట పెట్టనేలేదని శ్రీ సోఢీ పేర్కొన్నారు.

ఇదిలా పుండగా, హిందుస్థాన్ మందుల పరిశ్రమాభివృద్ధికి సాయం చేస్తామని సోవియటు ముందుకు వచ్చిందని, ఈ సహాయం మనంపొంది నపుడు సోవియట్‌కు ఎట్టి రాయల్టీలుగాని, లేక సాంకేతికభర్చుల్నిగాని యిచ్చుకోవాల్సిన అవసరమే లేదని సోఢీ చెప్పారు.

సాంకేతిక మెళకువల్ని తెలుపబోమని సోవియట్ చెప్పినట్లు కూడా శ్రీ ఆ చెప్పారు. ఇంతకంటె తుచ్ఛ ఆబ్జం మరొకటి పుండబోదని శ్రీ సోఢీ విమర్శిస్తున్నారు. ఈ సంబ్ధంలో శ్రీ సోఢీ భారత ప్రభుత్వానికి సోవియట్ నిపుణులు సహకరించిన నిదేశిక నుండి కొన్ని అంశాలను ఉన్నదేశించారు. సోవియట్ నిపుణులు తమ నివేదికలో ఒక సందర్భంలో ఇలా పేర్కొన్నారు:

విప్లవక్రియసంహారకమండుల ఉత్పత్తి విషయంలో ఇప్పుడుగాని, ఇకముందుగాని భారతీయమిత్రులు సాంకేతిక మెళకువల్ని తెలుసుకోగోరితేతప్ప అందుకు సోవియట్ అధికారి లెట్టి అడ్డంకులూ పెట్టరు. సాంకేతికమెళకువల్ని తోటి మిత్రులకు తెలివిడి చేయడంలో సోవియటు నిపుణులు సాయపడతారని ఆ నిదేశికలో వుంది.

ఇదిలావుండగా అమెరికన్ "మెర్క్స్" కంపెనీలో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందంలోని క్లాజు 11 (ఎ) ఇలానిర్దేశిస్తోంది. సాంకేతిక విషయాల్ని కంపెనీ బయట పెట్టదు.

చివరకు సోవియట్ సహాయంలో రాంచీలో నెలకొల్పనున్న భారీయంత్ర కర్మాగారానికి సంబంధించిన ఒప్పందంలో కూడా, కర్మాగారనిర్మాణంలో లభించిన సాంకేతిక విజ్ఞానాన్ని దేశంలోని మరే ఇతర పరిశ్రమ నిర్మాణంలో సైతం వినియోగించ బడుతుందని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ఇంతకూ సోవియట్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో నిర్దేశితమైన దేమిటంటే ఆవిధంగా గడించిన సాంకేతిక విషయాలను సోవియట్, అధికారుల అనుమతిలేకుండా "ఏ యితరదేశానికీ" అందించకూడదని శ్రీ సోఢీ చెప్పడించారు.

ఆలాగే కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సోవియట్‌ను కోరగా, సోవియట్ యూనియన్ ఒక గ్రామ "ట్రైక్లోమైసిన్"ను ప్రస్తుత అక్కౌంటు ధరలో సగం ధరకు సప్లయిచేయవచ్చు నని కూడా తెలిపినట్లు శ్రీ సోఢీ చెప్పడించారు.

ఈసందర్భంలో శ్రీ సోఢీ ఆస్పత్రి కొలిపే మరొక విషయాన్ని వివరించారు.

1958 మేలో స్లాట్కో నుండి 12,500 కిలోగ్రాముల స్ట్రెప్టోమైసిన్‌ను కిలోగ్రాము ఒక్కింటికి 51.04 డాలర్లకు దిగుమతిచేసుకోడానికి "ఫింప్రే" పరిశ్రమకు పెండురు లభించింది. ఈ పరిశ్రమకు 5 శాతం రిబేటు యిచ్చి (అంటే కిలోగ్రాముకు 48.49 డాలర్లచొప్పున రిబేటు యిచ్చి) "మెర్క్స్" కంపెనికి ఆర్డరుయిచ్చింది. స్లాట్కో నుండికాకుండా బ్రిటన్ నుండి రావలసిందే. ఇందుకు పైన చెప్పిన ధరపైన 16 శాతం ప్రిఫరెన్షియల్ డ్యూటీ విధిస్తారు. కాని "మెర్క్స్" కంపెనీ అమెరికానుండి కిలోగ్రాము ఒక్కింటికి 48.49 డాలర్ల పైన 2 శాతం సుంకంతో "స్ట్రెప్టోమైసిన్" మందుల్ని దిగుమతి చేసింది.

ఈ లావాదేవీల్లో ఫింప్రే పరిశ్రమకు రు. 1,78,816 లు నష్టంవచ్చింది. దీనికి ప్రభుత్వ ఆడిట్ ఉద్యోగులు ఆశ్చర్యం తరం తెలిపారని శ్రీ సోఢీ చెప్పారు.

కేరళ పోలీసు సంస్కరణల కమిటీ ప్రశ్నావళి

న్యూఢిల్లీ, మార్చి 15

కేరళ ప్రభుత్వం నియమించిన పోలీసునిబంధనల సంస్కరణల కమిటీ వారు ఒక ప్రశ్నావళిని తయారుచేసి పార్లమెంటు సభ్యులకూ, శాసన సభ్యులకూ, ప్రెస్ క్లబ్ బార్ అసోసియేషన్ సభ్యులకూ, హైకోర్టు బార్ అసోసియేషన్‌కూ, ఇతరప్రముఖులకుకూడా పంపించుతున్నారు.

కమిటీ ఏప్రిల్ 25, 26, 27 తేదీల్లో న్యూఢిల్లీలో సమావేశమై సాక్ష్యాలను స్వీకరిస్తుంది.

ప్రభుత్వోద్యోగుల కనీస కోర్కెలు

కార్యాచరణ సమితి ప్రకటన

హైదరాబాద్, మార్చి 14

వేతనాలసంఘం నివేదికలోని అవకతవకలను పరిశీలించడానికై ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం, నివేదికలోని అవకతవకల విషయమే కాక ప్రభుత్వోద్యోగుల 'కనీస కోర్కెలను' కూడ పరిశీలించి తగు నిర్ణయాలు చేయాలని ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ సమితి నేడొక ప్రకటన చేసింది.

ఈనెల 10 వ తేదీన ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని తాము కలుసుకొని, తమ కనీస కోర్కెలను వారికి నివేదించామని కార్యాచరణ సమితి ఆ ప్రకటనలో పేర్కొంది.

"వేతనసంఘం నివేదికలోని అవకతవకలను పరిశీలించి సరిదిద్దడానికి ఉప సంఘానికి కొంతకాలం పడుతుంది. కాని ప్రభుత్వోద్యోగులకు తక్షణ సహాయం అందవలసిందిగా ప్రధానమైన విషయం.ఆర్థికపరిస్థితిలోనే మాకనీసకోర్కెలను మంత్రిగారికి వివరించి చెప్పాము. మంత్రిగారు మా వాదన సమ్మతమయినదేనని అంగీకరించారు." అని కార్యాచరణ సమితి ప్రకటనలో వెల్లడించారు.

వారు పేర్కొన్న కనీసకోర్కెలివి

1. ఇప్పటి రేట్లు ప్రకారమే ఇంటి అద్దె అలవెన్సులు చెల్లించాలి. ఇవి రాష్ట్రంలోని అన్ని స్థలాలకు వర్తింప చేయాలి.

2. సిటీ అలవెన్సు కూడ యథాతథంగా చెల్లించాలి. ఇదియస్. జి. ఓ. లందరికీ చెల్లించాలి.

3. కొత్త వేతనాల స్కేల్సు కోరుకున్నా, కోరుకోకపోయినా ఉద్యోగులందరికీ వారి వారి సర్వీసును బట్టి ఇంక్రిమెంటు ఇవ్వాలి.

4.60-149 లోపు జీతాలున్న వారికి కరువుభత్యం పెంచాలి.

5. ప్రతి ఉపాధ్యాయునికి 45/- కనీస జీతం వుండాలి. వారే ఉద్యోగాలలో ఉన్నవారికి యథోచితంగా జీతాలు పెంచాలి.

6. వేతనమిటే సిఫార్సులవల్ల ఇంక్రిమెంట్లు తగ్గకుండా చూడాలి.

7. స్కైపిట్టులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టైపిస్టు స్టెనోగ్రాఫర్లు - వీరికి ఇప్పుడిస్తున్న అలవెన్సులు అలాగే వుండాలి.

8. ఈ ఉద్యమంలో పాల్గొన్నందుకు ఎవరినీ శిక్షించకూడదు.

ప్రావిడెంటు ఫండు పథకం

ప్రభుత్వ పరిశ్రమల్లోని కార్మికులందరికి వర్తింప జేసే యత్నం

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, మార్చి 16

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరిశ్రమలలోని కార్మికు లందరికీ ప్రావిడెంటు ఫండు పథకం వర్తింప జేయడానికై ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రశ్నకు సమాధాన మిస్తూ వెల్లడించారు.

ప్యాగలు రాకుండా నిరోధించడానికై గ్రామాల వెలుపల కొంత భూమిని రైతుల ఎరువు దిబ్బలకై కేటాయించే వుద్దేశ్యం ప్రభుత్వానికి లేదని రెవెన్యూమంత్రి శ్రీ మందపాటి నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్తూ కార్మిక మంత్రి కేంద్రప్రభుత్వం అనుమతి సకాలంలో రానందువల్ల 56 - 57 లో 61 లక్షల 65 వేలు వ్యయము చేయ29 పథకాలను, 57-58 లో 68 లక్షల 75 వేలు వ్యయము చేయ 44 పథకాలను ప్రారంభించ లేకపోయామని చెప్పారు. కేంద్ర సహాయంతో నిర్వహింపబడే నీటి వనరులు, విద్యుచ్ఛక్తి, పారిశ్రామిక గృహనిర్మాణం, ముడిసరుకుల నిర్మూలనం మొదలగు ప్రణాళికా పథకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆసహాయం లేకనే రాష్ట్ర ప్రభుత్వం పని ప్రారంభించవచ్చునని ప్రణాళిక సంఘం తెలియజేసిందని చెప్పారు.

శ్రీ యస్. కాసిరెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పుతూ విద్యాశాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు గారు ఎంత ప్రముఖ పాత్ర వహించారో అందరికీ తెలిసిందే

అలాగే కంపెనీలం రాజకీయ పార్టీలకు విరాళాలివ్వకూడదని చెప్పారెడ్డి గారంటే, ఆవిషయం 7 సంవత్సరాల క్రితమే చెప్తే బావుండేదికదా అన్నారు ముఖ్యమంత్రిగారు. ఇక ముందు ఎవరూ ఇవ్వకూడదని ఆర్డినెన్సు వేశామని ఘనంగా చెప్పుకొన్నారు. మరి సంజీవరెడ్డి అనుయాయులే 1957 ఎన్నికల్లో 14 లక్షలు పుచ్చుకొన్న సంగతి ప్రజలు మరచిపోయారను కొన్నారా?

ఉజ్బెక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పదవినుండి తొలగింపు

లండన్, మార్చి 15

తీవ్రమైన తప్పులు చేసినందుకుగాను ఉజ్బెక్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రథమ కార్యదర్శి పదవినుండి, కమిటీ బ్యూరో సభ్యత్వంనుండి సబీర్ కామలోవిచ్ కామలోవ్ తొలగించబడ్డట్లు మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

ఆంధ్ర శాసనసభలో వారం వారం

ఈ వారం స్థానిక సంస్థలు, రెవెన్యూ, ఎన్నికలు, స్వకపాయం, పన్నుల భారాలూ యంత్రాంగం, విద్యా శాఖల పద్దులు, శాసనసభలో చర్చకు వచ్చాయి. ఏదేదో ఒక సుసాంప్రదాయం ప్రవేశపెట్టాలన్నా, లేక "మద్యనిషేధం" లాంటి విషయాల్లోనో, తాష్టంట కుంటేకి మూడేకార్యు అవాలన్నా కళావాయకడు సమర్థులు. ఆటువంటి మంత్రి కిశా వెంకట్రావు గారు రెవెన్యూ పద్దును ప్రవేశపెడుతూ ఒక కొత్త పద్ధతి ప్రవేశపెట్టారు. గత సంవత్సరపు రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ ఉపన్యాసం తయారుచేసి వైపు కొట్టించి సభ్యులకు పంచిపెట్టించారు. ముఖ్యంగా ప్రభుత్వశాఖల రిపోర్టులు ఆండెడుకి పంపత్సరాలతరబడి ఆవుతున్న సందర్భంలో గత సంవత్సరం కార్యక్రమాన్ని సమీక్షచేస్తూ, యీ ఏటి పద్దులను ప్రవేశపెట్టడం శాసనసభ్యులకు సహాయకారిగా వున్నది. అయితే ఎలాగూ ఉపన్యాసాలు వైపుకొట్టి పంచిపెడుతున్నాయ సాబట్టి ముందు లోజే ప్రతులుఅందజేస్తే, అవి పాక్షణంగాచదివి, అక్షంచేసుకొని, చర్చలో పాల్గొనటానికి యింకా వుపయోగంగా వుంటుంది అని సభ్యులు అభిప్రాయం వెల్లడించారు. దాని మీద ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ సాంప్రదాయం మంచిదేకాని, స్వీకరుగారు ఆలాంటి నిర్ణయించేస్తే, అందరు మంత్రులూ తప్పకుండా ఉపన్యాసాల్ని రాసి అచ్చుకొట్టించవలసి వస్తుందనీ, ముందుగా శ్రమపడవలసిన అక్కర లేకుండా, అప్పటికప్పుడు గంటో రెండుగంటలలో ఆశువుగా మాట్లాడటం అలవాటైన తనలాంటి వాళ్ళకి కొంత యిబ్బందినీ అన్నారు.

ఈ సంప్రదాయాన్ని అందరూ ఆమోదించారు కాబట్టి,అలాగ ఉపన్యాసాలురాసి, వైపు కొట్టించే వాళ్ళు మాత్రం ముందురోజు సాయంత్రమే సభ్యులకు అందజేయాలని స్పీకరు కాశ్వేరరావు పంతులుగారు తమ అభిప్రాయంగా చెప్పారు.

కాని, పద్దులను సభలో ప్రతిపాదించకముందే, ఉపన్యాసాల సంద చేయడం ఉచితమా అని కొందరు సందేహాలు వెలిబుచ్చారు. "ఉపన్యాసం" అనకుండా ఆ మంత్రిత్వశాఖ వారి 'నోట్' అంటే ఏ చిక్కూవుండదు. మరునాడు మంత్రిగారు ఉపోద్ఘాతంగా ఉపన్యసించవచ్చు. మరి మంత్రులూ, స్పీకరూ ఏంచేస్తారో!

♦ ♦ ♦

హైకోర్టు తీర్పుమూలంగా మంత్రి పదవికి రాజీనామా యిచ్చిన వల్లూరి బసవరాజుగారి స్థానం మంత్రివర్గ బెంచీల్లో ఖాళీగానే వుండిపోయింది. యీస్థానాన్ని భర్తీచేయడంపైకొకరకాల ఊహలు పోహలు బయలుదేరాయి

ఏమైనా వి. బి. రాజుగారు 'తెలంగాణ' మంత్రి కావడంవల్ల తిరిగి ఆస్థానాన్ని భర్తీ చెయ్యడంలో తెలంగాణ వ్యక్తే మంత్రి కాక తప్పదనటున్నారు.

♦ ♦ ♦

ఆలస్యానికి, ఆంధ్ర ప్రభుత్వానికి చాలా దగ్గరి చుట్టరికం ఉన్నట్లుంది.

1958 లో గోదావరి వరదలు వచ్చాయి. శాశ్వత వరద నివారణకు 1951 లో కమిటీ నియమించారు. 1958 లో మళ్ళా వరదవచ్చినంత పనయింది. ప్రభుత్వం ఆకమిటీ 1951 లో చేసిన సూచనలను ఇంకా పరిశీలిస్తూనే వుందట!

శ్రీకాకుళం హరిజనవాడల్లో 1958-59 లో 107 నూతులు త్రవ్వటానికి అనుమతి ఇచ్చారుకాని ఇప్పటికి 36 నూతులు త్రవ్వటం మొదలైనట్లు!

ఇని ఎప్పటికి పూర్తి అవుతాయో! మిగతావి ఎప్పటికి మొదలవుతాయో!

మెదక్ జిల్లాలో ఒక ప్రభుత్వోద్యోగి డబ్బు కాజేసిన విషయాన్ని ఒక శాసనసభ్యుడు సంవత్సరం క్రితం ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చాడు. ప్రభుత్వం ఈ విషయం ఇంకా పరిశీలన జరుపుతూనే వుందట!

ఈ వారం శాసనసభ చర్చల సందర్భంలో వచ్చిన కొన్ని ఉదాహరణలు మాత్రమే ఇవి. ఇలాంటివి ఎన్నైనా చెప్పవచ్చు. సంవత్సరం తరువాత ప్రశ్నలకు జవాబులు యిచ్చే ఈ పరిపాలనావ్యవస్థ,ప్రజలకుముఖ్యంగా, పేదప్రజలకు అవసరమయ్యే పనులు జేయటంలో అంతులేనిజాప్యం చేస్తూందని కాంగ్రెసు సభ్యుడు ప్రగడ కోటయ్యగారు మొర పెట్టుకొంటే విన్నవాడు లేడు.

అయితే కొన్ని విషయాల్లో మాత్రం పని కరవేశంగా జరిగిపోతుంది. చిత్తూరుజిల్లాలో హార్స్‌లీ కొండల్లపై విశ్రాంతిధవనాలను నిర్మాణంచేయాలని గత సంవత్సరమే నిర్ణయం చేశారు. అప్పుడే కొండలమీదకు కార్లు వెళ్ళటానికి రోడ్లను వేశారు. నీటిసౌకర్యాలు అమర్చారు. (గొట్టాలులేక అసేకమునిసిపాలిటీలలోనీటిపరఫరాపథకాలుకుంటు పడుతున్నాయి.) విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ సౌకర్యాలు అప్పుడే అమర్చబడ్డాయి. భవనాలనిర్మాణం యుకుగా సాగుతోందట. మే నెలాఖరుకు యావత్తుపని పూర్తవుతుందని సహకార శాఖామంత్రి సెలవిచ్చారు.

ఇలాంటి శీనులు చూచుకా జరగటం, ప్రజలకవసరమైన పనులు మాత్రం వీల్లూ వొల్లూ పట్టడం - ఇదీ కాంగ్రెసు మంత్రుల వాలకం.

♦ ♦ ♦

పక్షపాత ప్రవర్తన పూసగ్రుచ్చినట్లు దారంలా ప్రతిదినం చర్చల్లో ధ్వనిత మవుతూనే వుంది.

జాగీర్దార్లు పరిపాలించే కాలంలో నిల్చొనేటి పన్ను, కూర్చుండే పన్ను, పన్నుమీద పన్ను వేయగా, బకాయిలు ఇంకా చెల్లించలేదని ముంతా - చెంబూ వేలం వేయిస్తున్నారు రెవెన్యూమంత్రి శ్రీ కిశా వెంకట్రావుగారు ఈ విషయాన్ని కొన్నిసుల సమావేశంలో ఆపట్ల లక్ష్మీనర్సింహారెడ్డిగారు చర్చకు తీసుకొనివస్తానే గాని ఈ వసూళ్ళు నిలుపుదల చేయాలని, ఆ బకాయిల్లో న్యాయం ఎంతో, అన్యాయం ఎంతో అనే విషయం తెలుసుకోవాలని కిశా వారికి ఆలోచనకూడా కలుగలేదు. కాని లక్షలకు లక్షలు ఎక్కిస్తూబకాయిపడ్డ వెనకపనుపుల విషయంలోమాత్రం శాసనసభలో చర్చా అవసరంలేదు, వ్యక్తిగతంగాపిటీమన్లుపెట్టుకోమనిచెప్తాడు. వాళ్ళ విషయంలో ఆమాంతంగా ప్రేమ పుట్టుకొచ్చి 1950 నాటికి పూర్వం ఉన్న బకాయిల్నీ ఒకకిలం పోటుతో కొట్టిపారవేశారు!

అలాగే మరోవిషయం చూడండి. హరిజనులు ఆక్రమించివలంకభూములు, బంజరు భూములు విషయం వచ్చేసరికి కిశా వెంకట్రావుగారు ఉగ్రనరసింహావతారం ఎత్తుతారు చట్ట ధిక్కారణకు ప్రభుత్వం సహించదనని హుంకరిస్తారు. మరి క్రిస్టియానాబాదులో జమీందారులు, ముఖానాదాములు తమ స్వంతే భూములని ఉంచుకొన్న 20 వేల ఎకరాల్లో ఆవిధంగా గడించిన సాంకేతిక విషయాలను సోవియట్, అధికారుల అనుమతిలేకుండా "ఏ యితరదేశానికీ" అందించకూడదని శ్రీ సోఢీ చెప్పడించారు.

ఆలాగే కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సోవియట్‌ను కోరగా, సోవియట్ యూనియన్ ఒక గ్రామ "ట్రైక్లోమైసిన్"ను ప్రస్తుత అక్కౌంటు ధరలో సగం ధరకు సప్లయిచేయవచ్చు నని కూడా తెలిపినట్లు శ్రీ సోఢీ చెప్పడించారు.

ఈసందర్భంలో శ్రీ సోఢీ ఆస్పత్రి కొలిపే మరొక విషయాన్ని వివరించారు.

1958 మేలో స్లాట్కో నుండి 12,500 కిలోగ్రాముల స్ట్రెప్టోమైసిన్‌ను కిలోగ్రాము ఒక్కింటికి 51.04 డాలర్లకు దిగుమతిచేసుకోడానికి "ఫింప్రే" పరిశ్రమకు పెండురు లభించింది. ఈ పరిశ్రమకు 5 శాతం రిబేటు యిచ్చి (అంటే కిలోగ్రాముకు 48.49 డాలర్లచొప్పున రిబేటు యిచ్చి) "మెర్క్స్" కంపెనికి ఆర్డరుయిచ్చింది. స్లాట్కో నుండికాకుండా బ్రిటన్ నుండి రావలసిందే. ఇందుకు పైన చెప్పిన ధరపైన 16 శాతం ప్రిఫరెన్షియల్ డ్యూటీ విధిస్తారు. కాని "మెర్క్స్" కంపెనీ అమెరికానుండి కిలోగ్రాము ఒక్కింటికి 48.49 డాలర్ల పైన 2 శాతం సుంకంతో "స్ట్రెప్టోమైసిన్" మందుల్ని దిగుమతి చేసింది.

ఈ లావాదేవీల్లో ఫింప్రే పరిశ్రమకు రు. 1,78,816 లు నష్టంవచ్చింది. దీనికి ప్రభుత్వ ఆడిట్ ఉద్యోగులు ఆశ్చర్యం తరం తెలిపారని శ్రీ సోఢీ చెప్పారు.

విశ్వవిద్యాలయాల్లోకి బోధనా భాష

హైదరాబాదు, మార్చి 16

విశ్వవిద్యాలయాల్లో బోధనా భాషగా తెలుగును ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను విద్యాప్రపంచంలో జరిగిన చర్చ సందర్భంలో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు గట్టిగా వ్యతిరేకించారు. అసలే శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విద్యాశాఖకు ఈ సమస్యపై సంప్రదిస్తున్నామని అన్నారు.

1956-57 ఆఖరుకు వేసేత సహకార సంఘాలు, తెలంగాణాలో 137, ఆంధ్రలో 701 వున్నవని శ్రీ వేట బాపయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇందులో ఆంధ్రలోని 427 సంఘాలు, తెలంగాణాలో19 సంఘాలు నష్టంతో పనిచేస్తున్నాయన్నారు. వీటిని పునరుద్ధరించి సక్రమంగా పని చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు.

హైదరాబాద్‌జిల్లా మున్సి పాలిటీ చట్టం క్రింద గత హైదరాబాదు ప్రభుత్వం నిర్బంధావళి రూపొందించి మైన పత్రాలను బహిష్కరించారని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

సోవియట్ విమర్శ: ఇరాన్ ఖండన

టెహ్రాన్, మార్చి 15

ఇరాక్‌లో కొత్తగా అశాంతి పరిస్థితుల్ని కల్పించే వుద్దేశ్యంతో ఇరాక్ సరిహద్దుల్లో ఇరాన్ సైన్యాలు కేంద్రీకరించబడుతున్నట్లు సోవియట్ చేసిన విమర్శను ఇరాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఖండించారు.

ఇరాక్ ప్రతినిధివర్గానికి రష్యా శాస్త్రవిజ్ఞాన పతాక్రల బహూకరణ

మాస్కో, మార్చి 15

ప్రస్తుతం సోవియట్‌లో పర్యటిస్తున్న ఇరాక్ ప్రభుత్వ ప్రతినిధివర్గానికి మాస్కోనగరంలోని సోవియట్ అణుశక్తి కర్మాగార ఉద్యోగులు అణుశక్తి శాంతికాల వినియోగానికి సంబంధించిన విజ్ఞానశాస్త్ర సంబంధమైన పత్రాలను బహూకరించారని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

మోసుల్ తిరుగుబాటు లాటివి చాలా జరుగవచ్చునట: ఇరాక్‌కు నాజర్ బెదరింపు

డమాస్కస్, మార్చి 15

ఇరాక్‌లో నియంతృత్వ, పేర్ల రిట్టు పరిపాలన కొనసాగుతున్నంత కాలం ఇటీవల ఉత్తర ఇరాక్‌లోని మోసుల్ ప్రాంతంలో జరిగిన తిరుగుబాటు లాంటివి మున్ముందు కూడా జరుగవచ్చునని విన్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడిక్కడ జోస్యం చెప్పారు. నాజర్ ఈవేళ కూడ కమ్యూనిస్టులపై అసేక ఆరోపణలు చేశారు.

కాశ్మీర్‌పై ఆరోపణలు

ప్రముఖ జాతీయవాదులందరినీ ఊచకోత కోయడానికి ఇరాక్‌లోని కాశిం ప్రభుత్వం యత్నిస్తోందని నాజర్ ఆరోపించారు.

నేడు బాగ్దాద్ (ఇరాక్ రాజధానిలో)లో వున్న "ప్రజాస్వామ్యం" రక్షిస్తామూ, కమ్యూనిస్టు కోర్టులతో నిండివున్న, ప్రజాస్వామ్య మున్నారు. మోసుల్ తిరుగుబాటునుగూర్చి నాజర్ ప్రస్తావించడం ఇదే మొదటిసారి.

హీరాకుడ్ డామ్‌పై "గాంధీ మినార్" గోపురం

హీరాకుడ్, మార్చి 15

హీరాకుడ్ డామ్‌పైన ఎల్లప్పుడూ పరిభ్రమించే "గాంధీ మినార్" అనే ఒక గోపురానికి నిన్న సాయంత్రం ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ గోపురం 64 అడుగుల ఎత్తు వుంది.

బీరుట్‌లో బ్రహ్మాండమైన ప్రేలుడు

బీరుట్, మార్చి 15

నేడిక్కడ సోవియట్ సమాచార కార్యాలయానికి చెందిన ఒక సినిమా హాలు వద్ద బ్రహ్మాండమైన ప్రేలుడు సంభవించగా హాలంతా ధ్వంసమైంది. హాలుకు ఆనుకొనివున్న తొమ్మిది దుకాణాలు కూడా నాశనమైనాయి.

లెబనాన్ కమ్యూనిస్టు పాయకు డైన ముస్తఫా ఎల్. అంబ్ యింటిపై కూడ ఎవరో ఒక బాంబును విసిరారు. ఈ రెండు సం

కృష్ణాజిల్లాలో 400 స్కూళ్లు ప్రభుత్వపరం

గుడివాడ, మార్చి 14

కృష్ణాజిల్లాలోని 1100 పాఠశాలలలో దాదాపు 400 ప్రభుత్వస్వాధీనం చేయబడ్డాయని స్పెషల్ విద్యాధికారి శ్రీ గోపాలకృష్ణన్ గుడివాడలో చెప్పాడు.

ఈ సందర్భంలో జరిగిన సభకు 400 మంది ఉపాధ్యాయులు వచ్చారు. తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం తరపున ప్రధానకార్యదర్శి శ్రీ జి. జాహ్నవేశ్వరరావుగారు ఒకి మెమోరాండాన్ని సభలో చదివారు. పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనపరుచుకోవడంలో ఉపాధ్యాయ సంఘం పూర్తిగా సహకరించుకుందనిఅందులో పేర్కొన్నారు.

స్పెషల్ విద్యాధికారి కొన్ని ప్రశ్నలకు జవాబుచెబుతూ, మేనేజర్లకు వెంటనే నష్టపరిహారం ఇస్తామని, పాఠశాలలకు అద్దెలు ఇస్తామని అన్నారు. ఉపాధ్యాయులను బలిచేయమని స్పష్టంచేశారు. జీతాలుకూడ బోర్డునే ఇస్తామన్నారు. క్రొత్త ఎం. హో. ప్రకారం పాఠశాలలను నిర్వహించినందుకు తీసుకోవడానికి వీలు వుందన్నారు.

అప్పటికప్పుడు 40 మంది మేనేజర్లు తమ పాఠశాలలను స్వాధీనంచేస్తూ ద్రాసిచ్చారు.

విజయనగరం కాన్సిల్ సమావేశం

విజయనగరం, మార్చి 12

విజయనగరం మునిసిపల్ కాన్సిల్ సమావేశం ఈనెల 9వ తేదీ చైర్మన్ శ్రీ ఎ. అప్పన్నదొర (యం.యల్.సి.) గారి అధ్యక్షతను జరిగింది.

1954లో మునిసిపాలిటీవారు ప్రతిసెల చెల్లించవలసిన విద్యుచ్ఛక్తి బిల్లులు సకాలంలో చెల్లించనందున రు. 4,845-2-0 లు సర్‌ఛార్జీతగిలింది.

కమిషనర్ శ్రీ సుబ్బయ్యచౌదరి గారు దర్యాప్తుచేసి ఈ కింది వారు సర్‌ఛార్జీకి బాధ్యులుగా నిర్ణయించారు.

శ్రీ సి. వెంకటచలం (ఇంజనీరు), శ్రీ డి. అప్పలరాజు (ఇంజనీరు), శ్రీ పి. వి. వి. కర్మ, (ఇంజనీరు), శ్రీ పి.యం. రావు (అకౌంటెంటు) వీరు ప్రస్తుతం అనకాపల్లి మునిసిపల్ మేనేజరుగా వున్నారు, శ్రీ బి. రామకృష్ణ (గుమస్తా), శ్రీ నూరంపల్లి పైడిశెట్టి (గుమస్తా).

వీరి ఆయుగపు వ్యక్తులనుండి సర్‌ఛార్జీ వసూలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ కాన్సిల్ సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్ర విశ్వకళా పరిషత్‌వారు 1958-59 సంవత్సరానికి సహాయం కోరివుండగా ఆ పెయ్యి నూటపదహార్లు ఇవ్వాలని తీర్మానించారు.

ప్రదేశ్ లెప్రసీ ప్లానింగ్ బ్యూరోలు హైకోర్టు సర్కులర్లను ప్రకారం మునిసిపల్ కార్మికులకు 40 ఇండ్లకురు. 1,24,000 లు అంచనా ఖర్చుతో ఋణం, గ్రాంటు పద్ధతిపై కట్టడానికి మంజూరు చేశారు. వాటిని ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

1959-60 లో 10 మంది దాయాల శిక్షణకు ఆయ్యే ఖర్చులో సగం ప్రభుత్వం భరించాలని కోరుతూ తీర్మానించారు.

పబ్లిక్ హెల్తు లారీ డ్రైవర్ల వర్గము (మజ్దూరుకు) దుస్తులు, టోపీలు, బూట్లు మంజూరు చేశారు.

విద్యుచ్ఛక్తి సహాయం లేకుండా నడిపే అచ్చుఆఫీసులకు లైసెన్సులు ఇవ్వడానికి వీలు కల్పిస్తూ సవరణ చేశారు.

సిమెంటు కంపెనీలో సమ్మె నిర్ణయం

విజయవాడ, మార్చి 15

ఆంధ్ర సిమెంట్ కంపెనీ యజమానులు ఏప్రిల్ 7వ తేదీలోగా నిర్మాణం చేయకపోతే, చాలా కాలం నుండి పరిష్కారం కాని యితర విషయాలు పరిష్కారం చేయకపోతే ఆ రాత్రి 12 గంటల నుండి ఫ్యాక్టరీలోను, క్వారీలోను సమ్మె చేయాలని నిన్నటి రోజు ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. శ్రీ కె. వి. ఎస్. ఎస్. రాజుగారు అధ్యక్షత వహించారు.

550 మంది కార్మికులు సమావేశానికి హాజరైనారు. సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. వి. సుబ్బరాజుగారు మార్చి 18వ తేదీ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని వివరించారు. అనేకమంది సభ్యులు ఉపన్యసించిన తరువాత తీర్మానం ఆమోదింపబడింది.

యాత్రికులవద్ద అధిక ఛార్జీలు వసూలు

కరాలపాడు, మార్చి 13

కోటప్పకొండ యాత్రికులవద్ద ఈనెల 5, 6, 7, 8, 9 తేదీలలో బస్సు యజమానులు నూటికి 50 నుండి 75 వంతుల వరకు ఛార్జీలు అధికంగా వసూలుచేశారు. ఉదాహరణకు పిడుగురాళ్ళ నుండి కోటప్పకొండకు రు 0-13-0 బస్సుచార్జీ ఉండేది. ఈ తిరునాళ్ళ సందర్భంలో రు 1-8-0 వరకూ వసూలుచేశారు. సర్వరాయునిపేట నుండి నెమిలిపురికి దూరానికి కూడా పిడుగురాళ్ళఛార్జీ రు1-8-0 నే వసూలుచేశారు. ప్రయాణికులు ఎక్కువ చెల్లించుకోవలసి వచ్చింది కాదు.

తిరునాళ్ళసమయంలో అలావసూలు చేసుకోడానికి గతంలో మోటారు యూనియన్ పర్మిట్ ఫీజులు తగ్గించమని యజమానుల ఏజంట్లు చెప్పుకొంటున్నా, కొన్ని టిక్కెట్లపై యీ పెచ్చు ఛార్జీలను నమోదుచేసి యిస్తున్నారు కూడా. కొన్ని సమయాలలో ఎక్కువ చెల్లించిన మనీ ఫేర్ పెట్టెనవారికి టిక్కెట్లు ఇవ్వనిరాకరించినట్లుకూడా తెలుస్తోంది.

యువజనోత్సవాల సన్నాహక సంఘం

గుంటూరు, మార్చి 15

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి-యువజనోత్సవాల సన్నాహక సంఘం కార్యాలయాన్ని ప్రస్తుతానికి ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యాలయం (గుంటూరు బ్రాడీపేట 4వ లైనులో) లోనే నెలకొల్పాలని సన్నాహక సంఘ కార్యవర్గం నిర్ణయించింది. యువజనోత్సవాలకు సంబంధించిన వివరాలు ఆ చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చు.

రేడియో

బుధవారం, మార్చి 18

విజయవాడ

ఉదయం. 6-30 సుప్రభాతం, 6-35 వాద్య సంగీతం, 6-40 భక్తిరంజని, 7-0 తె. వార్తలు; 7-15 తె. వరలక్ష్మి (హైదరాబాదు నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ, మధ్యాహ్నం 12-30 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే). 1-0 కార్మికుల కార్యక్రమం; 1-30 చదలవాడ సత్యనారాయణ వయొలిన్; సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వార్తలు, 7-15 పురాణకాలక్షేపం: టి. జగన్నాథశాస్త్రి, 7-40 ఫిల్మ్ సంగీతం, 8-0 మాల్పభూత్వేశ్వర వాటిక, 8-50 శాస్త్రీయ వాద్యసంగీతం, 9-15 ఎ ఐ ఆర్ వాద్యబృందం; 9-30 అమర భారతి - సంస్కృత కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే), 10-15 చదలవాడ సత్యనారాయణ. వయొలిన్, 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ఉదయం.: 6-30 సుప్రభాత్, మధ్యాహ్నం: 12-30 మహిళా సమాజం; 2-10 నాదస్వరం; 2-20 సారంగి, సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు: 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 పురాణకాలక్షేపం: టి. జగన్నాథశాస్త్రి; 9-15 లలిత సంగీత్, 9-30 అమర భారతి - సంస్కృత కార్యక్రమం, 11-0 ప్రసార సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, మార్చి 16

[మధ్యాహ్నం రు॥ 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి: పుట్టా	120	4 0
మార్కా	119	12 0
సకరసు	77	8 0
కొండ: 100 తులములు	198	2 6
తులము	2	0 6

ధాన్యం ధరలు

24 సెంబరు	రు. 27	8 0
వంకసన్నాలు	25	8 0
12 సెంబరు	24	8 0
అక్కుల్లు	23	12 0
తునుము	24	0 0

బియ్యం ధరలు

24 సెంబరు	రు. 64	0 0
వంకసన్నాలు	60	0 0
12 సెంబరు	57	0 0
అక్కుల్లు	55	8 0
తునుము	56	0 0

అపరాల ధరలు

మినుములు 240 కొ॥	55	0 0
కందులు 48/-	57	0 0
నల్ల పెసలు (పెట్టని)	54	0 0
పచ్చ పెసలు 280	64	0 0
పచ్చ పెసలు (పెట్టని) 50/-	63	0 0
సెనగలు దేశవాళీ	65	8 0
,, (బంగాళీ)	60	0 0
ధనియాలు 26 తుంచాలు 45/16	86	0 0
ఉలవలు	86	0 0
ఆముదాలు	48	0 0
పంచదార (వ్యవ్యూరు)	110	0 0
కొబ్బరినూనె డబ్బా	88	4 0
వెల్లుల్లి మణుగు	7	0 0
బెల్లం చుబుగు 4-8-0	7	4 0
మిర్చి ,, 15-0-0	20	0 0
నీరుల్లి ,,	1-10-0	
చింతపండు ,, 7-0-0	11	8 0
నువ్వులనూనె ,,	88	8 0
వేరుసెనగపప్పు 177 కొ॥	64	0 0
బద్దగ్యాసేటు	65	0 0
కోదాడ	18	4 0
మూడు మజ్జిగు	21	8 0
కోడి 160 కొనులు	250	0 0
కొబ్బరికాయలు 1000 కొ॥	254	0-0
సుంబులు 100	93	0 0
డిటో ఫార్వర్డ్	86	0 0

చీరాల నూలుమిల్లుకు మేర్లు కట్టించడంలో స్టేట్ సొసైటీ నిర్బంధవిధానానికి నిరసన

కాకేరు, మార్చి 15

చీరాల నూలుమిల్లుకు మేర్లు కట్టించటంలో ప్రాథమిక జేసేత సహకార సంఘాలపై, స్టేట్ సొసైటీ అనుసరిస్తున్న నిర్బంధ వైఖరిని నిరసిస్తూ, తూర్పుగోదావరిజిల్లా చేనేత సంఘం కార్యవర్గంలోగల శ్రీ గంపల వీరభద్ర శర్మ (కార్యదర్శి), శ్రీ అల్లక తాతాచార్యులు (సంయుక్త కార్యదర్శి), శ్రీ మాడా ఆదినారాయణ (కమిటీ సభ్యులు) గార్లు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

అందులో ఇలావుంది.

ప్రస్తుతం చేనేత సహకారసంఘాలలోబట్టి నిల్వలు విపరీతంగా పెరిగి, ఉత్పత్తులు స్తంభించిపోతూ సొసైటీలు పనిచేయలేని స్థితిలో ఉన్నవని అందోళనగా ఉన్నది. ఇందుకు స్టేట్ సొసైటీ వారిచే నిల్వలున్న బట్టను ఖరీదు చేయించుటకు ప్రభుత్వం విరివిగా అప్పులిచ్చి ఈక్లిష్టపరిస్థితినుంచి చేనేత వారిని విముక్తిచేయమని, తిరిగి పని కల్పించేందుకు అన్ని విధాలా అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం పూనుకోవాలని చేనేత సొసైటీలూ, చేనేత పారిశ్రామికులూ కోరుతున్నారు.

కాని ఈ దశలో స్టేట్ సొసైటీ వారు ప్రాథమిక సొసైటీల నిల్వలను ఖరీదు చేయుటకు ప్రభుత్వం నుంచి అప్పుగా కొద్దిగానో, గప్పుగానో ఆర్థిక సహకారాన్ని పొందుతూనే దాన్ని వ్యాయంగా వినియోగించకుండా చీరాల నూలు మిల్లులో ఫేక్లను కట్టితేనేగాని, ప్రాథమిక సంఘాల నిల్వలను ఖరీదుచేయు వీలుపడదనిన్నీ, ఈ విధంగా చేయమని డి. యస్. బి. లకు స్టేట్ సొసైటీవారి ఆదేశ మున్నట్లు చబుతూ ప్రాథమిక సంఘాల నడినిర్బంధంగా ఫేక్లు కట్టించేందుకు పూనుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితులకు గురికావడివున్న ప్రాథమిక సొసైటీలు ఈ నిర్బంధానికి తలొగ్గటం కన్నా నిష్క్రియాపరంగా తమ తప్పు నిల్వలను స్టేట్ సొసైటీవారు ఖరీదు చేసినభాగంపేరుభద్రతాన్ని మినహాయించి తక్కిన ధనాన్ని పొందుటకు జరుగుతున్న పొత్తిడికి ఒడంబడి, ఏకొద్దిగానో సైనా తిరిగి పనిచేసేందుకు అవకాశాన్ని కొనుక్కుంటున్నాయి. ఉదాహరణకు తూర్పుగోదావరిజిల్లాలోనే కొన్ని సొసైటీలు ఇంకను కొ అంగీకరించి స్టేట్ సొసైటీకి అమ్మటం జరిగింది. కాబట్టి ప్రాథమిక చేనేత సొసైటీలవద్దగల నిల్వలను ఖరీదుచేయటంలో చీరాల సహకార నూలుమిల్లుకు మేర్లు కట్టించేందుకు అనుసరించుతున్న స్టేట్ సొసైటీ వైఖరిని నిరసిస్తున్నాం

స్టేట్ సొసైటీవారు కేవలం చీరాల నూలు మిల్లు నిర్మాణానికే ప్రాధాన్యత యిస్తూ, ప్రస్తుత దుస్థితి నివారణకు పూనుకోకుండా ప్రస్తుత నిల్వలకు నష్టాలు వస్తాయనే భయంతో అందోళన చెందుతున్న చేనేత సొసైటీలనుంచి చేనేత వారిని విముక్తిచేయుటకు ప్రస్తుత నిల్వలకు నష్టాలు వస్తాయనే భయంతో అందోళన చెందుతున్న చేనేత సొసైటీలనుంచి చేనేత వారిని విముక్తిచేయుటకు ప్రభుత్వం పూనుకోవాలని చేనేత సొసైటీలూ, చేనేత పారిశ్రామికులూ కోరుతున్నారు.

ప్రాంతీయ వార్తావళి

ఏలూరు

ఏలూరు పట్టణంలో విద్యాబోధన వృత్తిలో నిమగ్నులయిన వారంతా కాలేజీ మొదలు ప్రాథమిక పాఠశాల వరకూ అందరూ ఒక సంఘంగా యేర్పడాలని నిర్ణయించుకొని, "నీటీ టీచర్స్ అసోసియేషన్" పేరుతో ఫిబ్రవరి 12వ తేదీ మున్సిపల్ హైస్కూలు ఆవరణలో ప్రారంభోత్సవం జరుపుకొన్నారు.

కాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ దేశిరాజు సత్యనుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ ఎస్. కె. వి. కృష్ణసుందరం, నాన్ గెజిటెడ్ ఉద్యోగులసంఘాధ్యక్షుడు శ్రీ ఇ. సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ వి. వి. సుబ్బయ్య, శ్రీ మొక్కపాటి నరసింహమూర్తి ఉపాధ్యాయుల సమస్యలను గూర్చి ఉపన్యసించారు. కన్వీనరు శ్రీ నోరి రామకోటి సంఘ ఆశయాలను గురించి, భవిష్యత్కార్యక్రమం గురించి మచ్చటించారు. శ్రీ పుల్లాభొట్ల శ్రీరామమూర్తి కవివర సమస్యపూరణతో సభ ముగిసింది.

సడకుదురు

దివి తాలూకా కో-ఆపరేటివ్ లేబరు కాంట్రాక్టర్ సొసైటీ మహాజనసభ ఫిబ్రవరి 14వ తేదీ సడకుదురులో శ్రీ గుత్తి కొండ కోదండరామయ్యగారి అధ్యక్షతను జరిగింది.

సంఘాన్ని ఈ సంవత్సరం జయప్రదంగా నడిపాలని, సొసైటీకోసం పంపాదించిన పి. డబ్ల్యూ. డి. పనులు పూర్తి చేయడంలో సభ్యులు అందరు పట్టుదలతో కృషి చేయాలని తీర్మానించారు.

ప్రభుత్వం ఆయాడిపార్టుమెంటులో వున్న కాంట్రాక్టుపనులు ఇవ్వడంలో మొదటి అవకాశం లేబరు కాంట్రాక్టర్ సొసైటీలకు ఇవ్వాలని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

మాతన సంవత్సరానికి శ్రీ మూలెం పాటి సీతారామయ్యగారిని అధ్యక్షులుగా, శ్రీ కారుమూరు దేవసుందర రావుగారిని కార్యదర్శిగా, శ్రీ సుద్దపల్లి వీరాకామశాస్త్రి, శ్రీ కంచర్ల చిన్ను, శ్రీ కొండ చినకోటయ్యగార్లు డైరక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

చెరుకువాడ

తణుకు తాలూకా చెరుకువాడ మిత్రవాణి గ్రంథాలయానికి ఈ క్రింది వారి నూతన కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు. డా. శ్రీ నక్షత్రరాజు సూర్యనారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ మంగిన నారాయణస్వామి, డా. టి. బి. యమ్. రాజారావు, కార్యదర్శి శ్రీ బొబ్బిలి శాంతి విశ్వనాథం, సహాయ కార్యదర్శులు: శ్రీ వరహాటి వెంకటసుబ్బయ్య, శ్రీ అడివి వేణుగోపాల శేషగిరిరావు, కోశాధికారి: శ్రీ అక్కం రామారాజు.

చింతపల్లి

విశాఖజిల్లా చింతపల్లిలో ఫిబ్రవరి 28వ తేదీన శ్రీ తగ్గి వీరయ్యదొరగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ మేకా నూరిబాబు, శ్రీ పూజారి బాల రాజుగార్లు ముఖ్యులు పరిపాలనను గురించి మాట్లాడారు.

సభానంతరం 'కష్టజీవి' బుర్రకథ చెప్పబడింది.

రేపల్లె

రేపల్లెలో రెండు లక్షల రూపాయల వెచ్చుబడితో నిర్మించిన 'అశోక మహల్' సినిమాశాలను ఈ నెల 6వ తేదీన శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు గారు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కొసరాజు కృష్ణారావుగారు హాలు తరపున ఆహ్వానితులకు, యితర పెద్దలకు స్వాగతం చెప్పి సన్మాన పత్రాలు చదివి సమర్పించారు.

పసలపూడి

కాపవంద్రపురం తూర్పు రేంజి ప్రాథమికోపాధ్యాయులచే పసలపూడి బోర్డు జూనియర్ బేసిక్ పాఠశాల వరణంలో ఫిబ్రవరి 28, మార్చి 1వ తేదీలలో ప్రభుత్వ వైద్యానిమిత్తాలు బయపబడినవి. ఉపాధ్యాయులకు, పిల్లలకు కళ్ళకు ప్రదర్శనాలు, కావ్యపఠన, పద్యపఠన, వ్యాకరణ సున్నము వాటిలోను బహుమతులు యివ్వబడ్డాయి.

పెంట్రప్రగడ

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా పెంట్రపగడ గ్రామ కాపురస్తులు శ్రీ పాలడుగు అప్పయ్యగారు, స్వర్గస్థులైన తన కుమారుడు సుబ్రహ్మణ్యేశ్వరరావు జ్ఞాపకార్థం నిర్మించిన లైబ్రరీ హాల్‌ను జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ లైబ్రెరియన్‌కు దానపత్రం వ్రాసియిచ్చారు.

తూర్పు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి ఫిబ్రవరి 21వ తేదీ ఆ హాలు గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

మిర్యాలగూడెం

మిర్యాలగూడెం తాలూకా యర్రబల్లి, ఉట్లపాయ, బంకాపురం, రాచకొండ గ్రామాలలో ఫిబ్రవరినెలలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభలు జరిగినవి. ఈ సభలకు 5 వేలమంది ప్రజలు హాజరయ్యారు. శ్రీ ఆదిరెడ్డిగారు ఉపన్యసించారు. శ్రీ ఊటుక్కూరు గీత పారిశ్రామిక సమస్యలు, ముస్తాబ్లర్ల డొన్నెన్యంగురించి, బంచరాయి పోరంగోకుల సమస్యలు గురించి ఆదిరెడ్డిగారు తమ ఉపన్యాసంలో వివరించారు.

కడప

కడప జీవితభీమా ఉద్యోగుల క్షేమం నిధి వార్షికోత్సవం ఫిబ్రవరి 22వ జరిగింది. సభకు కడప కళాశాల ప్రిన్సిపాలు శ్రీ యస్. రామారావు అధ్యక్షత వహించారు. సభకు స్టాండింగ్ కౌన్సిల్ జనరల్ మేనేజరు శ్రీ వి. వెంకటాచలం; హైదరాబాదు డివిజనల్ మేనేజరు శ్రీ యల్. సి. గుప్తగార్లు విచ్చేశారు.

కమలాపురం స్టేట్ ఆపీసరు శ్రీ వి. యస్. ఆచార్యగారి అభివందనలతో సభ ముగిసింది. పిన్నుట జీవితభీమా పుస్తకాలను ప్రదర్శించారు.

రామవరం

కొత్తగూడెంకాలరీస్ రామవరంలో దర్జీపనివారు శ్రీ వాడపల్లి భూమయ్య గారి అధ్యక్షతను సమావేశమై యూనియన్ స్థాపించుకొన్నారు.

యూనియన్ కొరకు శ్రీ వాడపల్లి భూమయ్యగారిని అధ్యక్షులుగాను, శ్రీ దంగేటి సూర్యనారాయణగారిని కార్యదర్శిగాను, మాడిశెట్టి బొంగాలు గారిని కోశాధికారిగాను ఎన్నుకొన్నారు.

తిరుపతి

తిరుపతి పట్టణంలో మున్సిపల్ కార్మికుల పనిభారం పెరిగినందువల్ల మున్సిపల్ పీబ్లంది ని పెంచడానికి పురపాలక సంఘం పూనుకోవాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కార్మికులకు చెప్పులు, తలపాగా, నూనె, సబ్బు మొదలగు వస్తువులు సప్లయి చేయాలని కోరుతూ, మున్సిపల్ కార్మిక సంఘం అధికారులకు ఒక విజ్ఞప్తి సమర్పించింది.

సంగంజాగర్లమూడి

కీర్తిశేషులు డాక్టరు కొత్త వెంకటక్రిష్ణారావు మెమోరియల్ ఆంధ్రరాష్ట్ర చెనుగుడు పోటీలు సంగంజాగర్లమూడిలో ఫిబ్రవరి 20 నుండి 25 వరకు జరుపబడ్డాయి. ఈపోటీలలో "సుదర్శన" టీము విజయవాడ విస్సన్న గాను, "శ్రీ లక్ష్మీ ఇన్‌స్టిట్యూట్" టీము, గుంతకల్లు రన్నర్సుగాను గెలుపొందారు. ఆటలలో ప్రత్యేక నిపుణత చూపిన యమ్. కోటేశ్వరరావుగారు ప్రత్యేక బహుమతి పొందారు.

మూడేరు

పశ్చిమ గోదావరిజిల్లా అగ్రికల్చరల్ ఫీల్డ్‌మెన్ అండ్ మేస్త్రీలు మాస్టరు వర్కర్ల అధ్యక్షతను యాచకులు సమావేశమై పశ్చిమ గోదావరి అగ్రికల్చరల్ లోయర్ సబార్డినేట్ అసోసియేషన్‌ను స్థాపించుకొన్నారు.

గుంటూరు

ఆస్పత్రిలో వుద్యోగంచేస్తూ ఆకస్మికంగా చనిపోయిన విశ్రాంతకర్మికుటుంబానికి యూనియన్ తరపున 50 రూపాయలు విరాళంగా ఇవ్వాలని గుంటూరు ఆస్పత్రి పనివారల యూనియన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

మెల్లెంపూడి

గుంటూరుతాలూకా మెల్లెంపూడి గ్రామంలో ఈనెల 2వ తేదీ బహిరంగ సభ జరిగింది. శ్రీ ఆయుమల్లి రామిరెడ్డి గారు అధ్యక్షత వహించారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పంగులూరి గోపేశ్వరరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్యక్షులు శ్రీ కె. మాలకొండయ్య, తాలూకా పార్టీ సెక్రెటేరియట్ సభ్యులు శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్యగార్లు భూసంస్కరణల ప్రాముఖ్యం గురించి, ప్రజా సంఘాల నిర్మాణం గురించి వివరించారు.

అనంతరం కోనూరి పున్నయ్య భాగవతారుగారు హరికథ చెప్పారు.

ముట్లూరు

గుంటూరు తాలూకా ముట్లూరులో జయశ్రీ కళాసమితివారు మార్చి 1వ తేదీన ఒక యోజన పారకాలను స్థాపించారు.

తెనాలి

తెనాలిలో మస్తాన్ భాన్‌గారి అధ్యక్షతన యాచకులు సమావేశమై "బహుజన్ ఆర్ట్ థియేటర్" అను పేరుతో ఒక నాటకసంస్థను స్థాపించారు. కార్యదర్శిగా శ్రీ జి. ఎం. సుభాన్, డైరక్టర్‌గా, ఆర్గనైజర్‌గా శ్రీ ఎస్. నాజర్, అహమ్మద్ గార్లను ఎన్నుకొన్నారు.

గుల్లలపాలెం

విశాఖ తాలూకా గుల్లలపాలెంలో మహిళాసంఘం ఆధ్వర్యాన ఈనెల 1వ తేదీన అంబర్ చరఖా శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరిగింది. కమిటీ పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ ఘంటి త్రిగిజవ్వాధరాజుగారు సభకు అధ్యక్షత వహించారు. కణితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ సన్యాసిరావుగారు శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

లేఖలు

ముఖ్యమంత్రి బొమ్మల పత్రిక

మహోళయా,

ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌర సంబంధమల శాఖచే ప్రచురింపబడు 'ఆంధ్ర ప్రదేశ్' 1959 జనవరి సంచికలో మొత్తం 14 బొమ్మలు వున్న వీదానిలో 10 బొమ్మలు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారివి ఉన్నవి. ఇలాగే దాదాపు అన్ని సంచికలలో వుంటున్నవి. వీటినిబట్టి మాస్తే యీ పత్రిక సమాచారం చెల్వటకు ఎక్కువ ఉపయోగపడకపోయినా సంజీవరెడ్డిగారి అన్నిరకాల బొమ్మలను ప్రచురించు తున్నది. దీనిని బట్టి ఇది "సమాచార పత్రికా లేక సంజీవరెడ్డి బొమ్మల ఆల్బమా" అని ఆలోచించాల్సి వస్తోంది.

అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు వితివిగా పాల్గొంటున్నారని ప్రభుత్వం పదేపదే చెప్పుకోవటం చూస్తున్నాం. ఆలాంటి చిత్రాలు కాకుండా, కేవలం ముఖ్యమంత్రి చిత్రాలే వేయటం చూస్తే, ప్రజలు పాల్గొంటున్నారనేది అబద్ధమై వుండాలి. లేకపోతే అటు వంటి ప్రజోత్సాహాన్ని నూచించే ఫోటోలు తీసి ప్రచురించాలనే ఆలోచన ఆయినా ప్రచారశాఖకు కల్గకుండా పోయివుండాలి.

టి. సత్యనారాయణ, హైదరాబాదు.

విజయవాడ - బందరు రైల్వే లైనులో ప్రయాణీకుల ఇక్కట్లు

మహోళయా,

విజయవాడ-బందరు రైల్వేలైనులో 1046, 1045 నంబరు బండ్లగా నడుపుతున్నారు. ఈ బండ్లు విజయవాడ, బందరు స్టేషన్లలో బయలుదేరే మధ్యలో ఒక్కగుడివాడ స్టేషనులోనే ఆగడం జరుగుతున్నది. విజయవాడ - బందరు లైనులో ముఖ్యకూడలి స్టేషనుకాని ఉప్పలూరు, ఇందుపల్లి, గుమ్ములేరు, పెడన స్టేషన్లలో ఆగక పోవడంవల్ల ముఖ్యకూడలిస్టేషన్లనుండి పోస్టు కార్యకలాపాలు తరితర నిత్యపనులకూ వెళ్ళే ప్రయాణీకులు చాలా యిబ్బంది పడుతున్నారు.

కొత్తగా ఏప్రిల్ నుండి వచ్చు రైల్వే టైంటేబిల్‌లో కూడా ఆ ఎక్స్‌ప్రెస్ బండ్లను యధాతథంగా నడిపబోతున్నట్లు, ఇతర ప్యాసెంజరు రైళ్ళు రాకపోకల టైమింగ్స్ కూడా మార్చినట్లు, ఆ టైమింగ్స్ ప్రయాణీకులకు మరింత అనుకూలంగా వున్నట్లు తెలుస్తున్నది.

గనుక విజయవాడ - బందరు రైల్వే లైనులో ముఖ్య స్టేషన్లనుండి ప్రయాణాలు చేసేవారి శ్రేయస్సు దృష్ట్యా 1046, 1045 ఎక్స్‌ప్రెస్ నైనదహరించిన ప్రధాన స్టేషన్లలో ఆగునట్లు, విజయవాడనుండి ఉదయం 8 గంటలకు బయలుదేరి అన్నిస్టేషన్లలోనూ ఆగునట్లు, అదేరీతిగా బందరు నుండి సాయంకాలం 6-7 గంటల మధ్య బయలుదేరి అన్నిస్టేషన్లలో ఆగునట్లు ప్యాసెంజరు బళ్లనుకూడా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

గద్దెసీతామహాలక్ష్మి, పంచాయితీ బోర్డు సభ్యురాలు, ఇందుపల్లి.

వృత్తిదార్లకు అప్పులు

మహోళయా,

ఒంగోలు తాలూకా మద్దిపాడు బ్లాక్‌లో కృష్ణి అప్పుల క్రింద 10 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ విషయం తెలిసి అనేక గ్రామాలవారు (కుట్లు పనివారు, కుమ్మర్లు, కంసాలీలు) అర్జీలను పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వ పడికోత విధానంవల్ల అర్జీలన్నీ కొట్టి వేయబడే ప్రమాదమున్నది.

(1) సంతకం చేసేవారికే అప్పు లిస్తారు. (2) 40 సంవత్సరాల వయస్సుకు మించి తే యివ్వరు (3) స్థిరాస్తి (2 వేలు) వుండి, ఆ ఆస్తిపై ఎలాంటి అప్పులు, అన్యాక్రాంతాలు వ్యవహారచర్యలు లేవని గ్రామాధికార్లు సర్టిఫికేట్ యిచ్చినట్లు ప్రూపియివ్వాలి. పైవానిలో ఏ ఒక్కటి లోపించినా అప్పులు రావు.

కుట్టుపనివారిలో 70% నిరక్షరాస్యులుంటారు. వారికుండే ఆస్తులూ ఒక పూరియిల్లు. అది కూడా లేకుండా అవస్థపడేవారు ఎందరో వున్నారు. ఈ పరిస్థితులలో ఏలూరు పట్టణ కాపురస్తులు, వ్యాపారస్తులు, జిల్లాకాంగ్రెస్ సహాయ కార్యదర్శి అయిన మాలె వెంకట నారాయణగారు రాజకీయబాధితులుగా భార్యాశేర 5 ఎకరాలు, ఆయనశేర 5 ఎకరాలు 1955 లో పట్టాపొందారు.

హరిజనులు సాగుచేసుకొంటున్న కొల్లేటిబంజరుప్రక్కన ఆర్. ఎస్. నంబరు 289/2లో యు.2-87 సెంట్లుకు పట్టా పొంది మూడుసంవత్సరాలుగా హరిజనులు సాగుచేసుకొంటున్న కొల్లేటిబంజరును ఒక ఎకరానికి సైగా వెంకటనారాయణగారు తన భూములలో కలుపుకున్నారు.

హరిజనులు సాగుచేసుకొంటున్న కొల్లేటి బంజరు 800 ఎకరాల చాళ్ళు సాగుకు నీరువెళ్ళే కాల్వకు అడ్డుకట్టి వేసి నీరు వెళ్ళకుండా ఆటంకపరచారు. ఈ కాల్వకు, వెంకటనారాయణగారికి ఎట్టి సంబంధంలేదు. కాల్వ బంజరు భూమిలో వున్నది. హరిజనుల సాగునకు నీటి యిబ్బంది కలిగి కట్టకొలగించి నీరు తీసుకొని వెళ్తుండగా వెంకట నారాయణగారు తన చేతమట్టూ బలమైన గట్టువేసి నీరు తీసుకొని వెళ్ళండి లేకపోతే తీసుకొనివెళ్ళనివ్వను అంటూ కట్టవేయించి, 144 సెక్షన్ తెచ్చాడని గొ

ఆరబ్ ప్రజలలో అంతఃకలహాలకై అమెరికా కుట్రలు

సోవియట్ పత్రిక ఇజ్వెస్తియా విమర్శ

మాస్కో, మార్చి 15

అరబ్ ప్రజలలో అంతఃకలహాలు రేపెట్టి పశ్చిమాసియాలో నిత్యం ఉద్రిక్త పరిస్థితిని వ్యాపింపజేయడానికి అమెరికా యత్నిస్తూందనీ, ఇటీవల ఇరాక్‌పై చెలరేగుతున్న గాలి దుమారంలో గల అంతరార్థమిదేనని సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా నేడు హెచ్చరించింది.

ఈ పత్రిక ఇరాక్‌పై సాగుతున్న దాడి గురించి నేడు సోవియట్ పత్రిక ఇజ్వెస్తియా వ్యాఖ్యానిస్తూ ఈ ప్రచారానికి వెనుక అమెరికా ప్రచార ప్రభావం ఉన్నట్లు స్పష్టం చేసింది.

"అరబ్ ప్రజలలో అంతఃకలహాలు రెచ్చగొట్టాలనేదే అమెరికా ఉద్దేశం. ఈ అంతఃకలహాల ద్వారా పశ్చిమాసియాలో నిత్యం ఉద్రిక్తత వాతావరణం వెలకొనేట్లు చేయాలని అమెరికా కాంక్షించుతోంది" అని ఇజ్వెస్తియా తెలియజేసింది.

కాంగ్రెసు నూతన పార్లమెంటరీ బోర్డు

న్యూఢిల్లీ, మార్చి 15

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు నూతన పార్లమెంటరీ బోర్డును నియమించింది. బోర్డులో యింతకుముందున్న ఆరుగురు సభ్యులలోనూ అయిదుగురు మళ్ళీ ఎన్నికైనారు.

ఆరో సభ్యుడుగా శ్రీ మొరార్జీ దేశాయికి బదులు ఉద్రాసు ముఖ్య మంత్రి శ్రీ కామరాజ్‌ను నియమించారు.

నూతన కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులోని సభ్యుల పేర్లివి:

శ్రీమతి ఇందిరాగాంధీ (అధ్యక్షురాలు), ఎండిపంత్, ధేబర్, కామరాజ్ నాడార్, జగజీవన్‌రామ్, ఫకీర్ మహమ్మద్, ఇబ్రహీం.

వర్కింగ్ కమిటీ నేడు నూతనంగా ఒక క్రికుశిక్షణ కమిటీని కూడా నియమించింది.

ఆ కమిటీలోని సభ్యుల పేర్లివి: మొరార్జీ దేశాయి, జగజీవన్ రామ్, లాల్ బహదూర్ శాస్త్రి, బల్వంతరాయ్ మెహతా, శ్రీమతి సుచేత కృపలానీ.

ఢిల్లీ వీధుల్లో సిక్కులవురోగింపు

న్యూఢిల్లీ, మార్చి 15

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు యాభైవేల మంది సిక్కులు పంజాబులోని గురుద్వారాల నిర్వహణలో ప్రభుత్వ జోక్యానికి అసంతృప్తిగా ఢిల్లీనగర వీధుల్లో పాదయాత్ర జరిపారు.

ఎర్రకోటవద్ద గల పెరేడ్ మైదానంలో వుదయం 11 గంటలకు పూరేగింపు ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటలకు న్యూఢిల్లీలోని గురుద్వారం వద్ద ఊరేగింపు ముగిసింది.

ఊరేగింపులో దాదాపు పదివేల మంది స్త్రీలు కూడా వున్నారు. ఊరేగింపు శాంతియుతంగానే జరిగింది.

వచ్చేసారి కాంగ్రెసు మహాసభ మైసూరులో

న్యూఢిల్లీ, మార్చి 15

కాంగ్రెసు వార్షిక మహాసభ వచ్చే సారి మైసూరు రాష్ట్రంలో జరపడానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు నిర్ణయించింది.

ఆఖిలభారత కాంగ్రెసు కమిటీ మే 10, 11 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశం కాగలదని నేడు ఎ.ఐ.సి.సి. ఆఫీసు నుండి ఒక పత్రికా ప్రకటన వెలువడింది. వర్కింగ్ కమిటీ మే 8, 9 తేదీల్లో సమావేశమవుతుంది.

రేడియోలున్నవారికి హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 14

రేడియోలున్నవారు ఈ నెలాఖరులో లైసెన్సు రసుము కట్టాలనీ, సకాలంలో చెల్లించకపోతే లైసెన్సులు రద్దుచేయడమేకాక, పాత లైసెన్సులు పునరుద్ధరణ చేసుకోవడానికి గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుందని కేంద్ర ప్రభుత్వం ఒక హెచ్చరిక జేసింది.

కేరళలో రెండో వైద్యకళాశాల

నంబూద్రిపాద్‌చే ప్రారంభోత్సవం

కాలికట్, మార్చి 15

ఇక్కడికి నాలుగుమైళ్ళ దూరంలో వున్న చెనయూర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాల నూతన భవనాలకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

కేరళలో ఇది రెండో మెడికల్ కాలేజీ. మరొకటి తిరువనంతపురంలో వుంది.

ఇక్కడ కాలేజీ నూతన భవనాలను 165 యకరాల విస్తీర్ణంగల ఆవరణంలో నిర్మించారు. ఈ కాలేజీలో యేడాదికి వందమంది విద్యార్థులను శిక్షణ కొంటారు.

విద్యా విషయాల్లో ఆంధ్రప్రభుత్వ నిర్లక్ష్యం

శాసనసభ చర్చలో శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావుగారి విమర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, మార్చి 15

ప్రాథమిక విద్యను విస్తరింప జేయడానికి ఈ సంవత్సరం ఏమీ చేయాలేదని విమర్శించడం వివాదాస్పదమని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావుగారు నిన్న ఆంధ్ర శాసన సభలో విద్యాపద్దుపై మాట్లాడుతూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ద్వితీయ ప్రణాళిక పూర్తిఅయ్యే నాటికి 1791 ప్రాథమిక పాఠశాలలు, 2529 ఉపాధ్యాయులు అవసరంగా ఉండాలని నిర్ణయించబడింది. ప్రతీ సంవత్సరం 350 స్కూళ్ళు తెరువవలసి ఉంది. కాని ద్వితీయ ప్రణాళిక మూడవ సంవత్సరం నాటికి 578 స్కూళ్ళు మాత్రమే తెరువబడినాయి. ఈ సంవత్సరం 142 స్కూళ్ళు మాత్రమే తెరువబడినాయి. ఇంకా 362 స్కూళ్ళు తెరువవలసి ఉన్నది. ద్వితీయ ప్రణాళిక లక్ష్యంలో 33% కూడా ఇంకా పూర్తిచేయలేదు.

మూడు సంవత్సరాల్లోను ప్రాథమిక పాఠశాలలకు మూడు లక్షలు ఖర్చు పెట్టలేదు. శాసనసభలలో ఎంతో చర్చించినమీదట ఆమోదించిన విషయాలను విద్యాశాఖ పట్టించుకోవట్లు విదిత మౌతుంది. ఈనాడు అక్షరాస్యులు తెలంగాణాలో నూటికి 7 గురు, ఆంధ్ర ప్రాంతంలో 18% మాత్రమే వున్నారు."

సెకండరీ విద్య గురించి మాట్లాడుతూ శ్రీ రాజేశ్వరరావుగారిలా అన్నారు.

"ప్రస్తుతం వున్న స్కూళ్ళలో సరిపడినన్ని సౌకర్యాలేవు. అసలు సరిపడినన్ని స్కూళ్ళు కూడా లేవు. విద్యార్థులు వస్తే సీట్లు లేవు. పాఠశాలకే స్థితి కూడా వచ్చింది. సెకండరీ స్కూళ్ళలో 40-50 మంది విద్యార్థులతో ఏర్పరచడం వలన బోధనా సామర్థ్యం దెబ్బతింటూంది. ఉపాధ్యాయుల బదిలీలు కూడా అధ్వాన్నంగా తయారయ్యాయి. ఒక ఉర్దూ ఉపాధ్యాయుని బదిలీచేసి ఇంగ్లీషు సహాయోపాధ్యాయుని నియమిస్తే ఏమిలాభం? విద్యార్థుల అభీష్టాలకు ఇదేమీ పట్టడంలేదు. ఆ స్కూలు అవసరాలు పీటట్ పట్టించుకోకుండా మీకు బదిలీలు, నియామకాలు చేస్తున్నారు. బదిలీల సమస్యను క్రమబద్ధంగా పరిష్కరించకపోతే ఎప్పటి పెద్దవిద్యాప్రణాళికలను వివిధంగా అమలులో పెట్టగలరుగాక సంవత్సరమధ్యలో చేసే బదిలీలుకూడా చాలాహానికరంగా పరిణమిస్తున్నాయి.

తెలంగాణాలో 48 మిడిల్ స్కూళ్ళు, 50 కమిటీ స్కూళ్లు ఉన్నాయి. వీటిని హైస్కూళ్ళ స్థాయికి మార్చవలసిన అవసరం ఉంది.

జిపీక్ స్కూళ్లూ నామమాత్రంగా తయారవుతున్నాయి. అనేక స్కూళ్ళూ మూది, చప్పాలు మూలపడి ఉంటున్నాయి.

విద్యలో వృత్తి నేర్పాలనే సదుద్దేశంతోనే వీటిని ప్రారంభించినప్పటికీ ఇది ఖచ్చితంగా అమలు జరిగట్లు ప్రభుత్వం చూడడంలేదు. కారణం ఈ విద్యపట్ల ప్రభుత్వంలో ఉన్నవారికి సరియైన నమ్మకం లేదు. బహుళోద్దేశాధిక పాఠశాలల విషయం కూడా ఇదేవిధంగా వుంది. స్కూళ్ళలో సరియైన పరికరాలుండవు. ఈ పథకాలను విజయవంతం చేయాలన్న ఉత్సాహం, దీక్ష విద్యాశాఖాధికారులలోనే మృగ్యంగా ఉంది.

తెలంగాణాలో ఉన్న 19 వేల ఉపాధ్యాయులలోను, 14 వేల మంది ట్రైనింగ్ పొందకుండానే ఉండిపోయారు. ఈ సంవత్సరం రెండు వేల మందిని మాత్రమే ట్రైనింగుకు పంపారు. గత సంవత్సరం ఉపాధ్యాయులు శిక్షణకు కేటాయించిన డబ్బు వినియోగించుకు మురిగిపోయింది. ఇంత మందసమనంగా నడిస్తే తృతీయ ప్రణాళిక ఆబుయపడుండా అంతమంది ఉపాధ్యాలయములకు శిక్షణ యివ్వడం సాధ్యపడదేమో!

పాఠ్యపుస్తకాల జాతీయకరణ హర్షించదగిందేకాని, పాఠ్యపుస్తకాల కమిటీ సిఫారసులను కాదని, ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలను నిర్ణయించే అధికారాన్ని చేబట్టడం అసమానం కించింకమానదు. ఇది పుస్తకాలకమిటీపట్ల గౌరవం చూపడంకాదు. కమిటీని నియమించిన సూత్రాన్ని వాడుచి పట్టుకాకుండలేదు. ఆ స్కూలు అవసరాలు పీటట్ పట్టించుకోకుండా మీకు బదిలీలు, నియామకాలు చేస్తున్నారు. బదిలీల సమస్యను క్రమబద్ధంగా పరిష్కరించకపోతే ఎప్పటి పెద్దవిద్యాప్రణాళికలను వివిధంగా అమలులో పెట్టగలరుగాక సంవత్సరమధ్యలో చేసే బదిలీలుకూడా చాలాహానికరంగా పరిణమిస్తున్నాయి.

తెలంగాణాలో 48 మిడిల్ స్కూళ్ళు, 50 కమిటీ స్కూళ్లు ఉన్నాయి. వీటిని హైస్కూళ్ళ స్థాయికి మార్చవలసిన అవసరం ఉంది.

జిపీక్ స్కూళ్లూ నామమాత్రంగా తయారవుతున్నాయి. అనేక స్కూళ్ళూ మూది, చప్పాలు మూలపడి ఉంటున్నాయి.

విద్యలో వృత్తి నేర్పాలనే సదుద్దేశంతోనే వీటిని ప్రారంభించినప్పటికీ ఇది ఖచ్చితంగా అమలు జరిగట్లు ప్రభుత్వం చూడడంలేదు. కారణం ఈ విద్యపట్ల ప్రభుత్వంలో ఉన్నవారికి సరియైన నమ్మకం లేదు. బహుళోద్దేశాధిక పాఠశాలల విషయం కూడా ఇదేవిధంగా వుంది. స్కూళ్ళలో సరియైన పరికరాలుండవు. ఈ పథకాలను విజయవంతం చేయాలన్న ఉత్సాహం, దీక్ష విద్యాశాఖాధికారులలోనే మృగ్యంగా ఉంది.

తెలంగాణాలో ఉన్న 19 వేల ఉపాధ్యాయులలోను, 14 వేల మంది ట్రైనింగ్ పొందకుండానే ఉండిపోయారు. ఈ సంవత్సరం రెండు వేల మందిని మాత్రమే ట్రైనింగుకు పంపారు. గత సంవత్సరం ఉపాధ్యాయులు శిక్షణకు కేటాయించిన డబ్బు వినియోగించుకు మురిగిపోయింది. ఇంత మందసమనంగా నడిస్తే తృతీయ ప్రణాళిక ఆబుయపడుండా అంతమంది ఉపాధ్యాలయములకు శిక్షణ యివ్వడం సాధ్యపడదేమో!

పాఠ్యపుస్తకాల జాతీయకరణ హర్షించదగిందేకాని, పాఠ్యపుస్తకాల కమిటీ సిఫారసులను కాదని, ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలను నిర్ణయించే అధికారాన్ని చేబట్టడం అసమానం కించింకమానదు. ఇది పుస్తకాలకమిటీపట్ల గౌరవం చూపడంకాదు. కమిటీని నియమించిన సూత్రాన్ని వాడుచి పట్టుకాకుండలేదు. ఆ పుస్తకాల నిర్ణయాన్ని కమిటీ చేత్తుల్లోనే పదలిపెట్టాలి."

రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీలకు గ్రాంటులను తగ్గించినందుకు ప్రభుత్వ విధానాన్ని శ్రీ రాజేశ్వరరావుగారు నిశితంగా విమర్శించారు. ప్రయూనివర్సిటీ తరగతులలోను, కాలేజీ తరగతులలోను మాతృభాషలోనే బోధన జరగాలని అన్నారు.

వేతనాల కమిటీ సిఫారసుల అనంతరం కూడా వుపాధ్యాయుల వేతనాలు చాలా లెక్కువగా వున్నాయనీ, అందుచేత వారి వేతనాలను హెచ్చించడం అవసరమనీ, యింటి అద్దె ఎలవెన్సు, సిటీ ఎలవెన్సుకూడా వేరేయివ్వాలనీ అన్నారు.

సికండరీ స్కూలు ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేకి ఎలవెన్సుయివ్వాలనీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక ఎలవెన్సు యివ్వనందుకు శ్రీ రాజేశ్వరరావుగారు నిరసించారు.

"న్యూఏజ్" పత్రిక సంపాదకవర్గం

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 16

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం యిటీవల ఢిల్లీలో సమావేశమైనప్పుడు "న్యూఏజ్" వారపత్రిక, మాసపత్రికల నిర్వహణకై ఈ క్రింది వారితో సంపాదకవర్గాన్ని ఏర్పాటు చేసింది:

శ్రీ పి. సి. జోషి (వారపత్రిక ప్రధాన సంపాదకుడు), శ్రీ బి. టి. రణదివె (మాసపత్రిక ప్రధాన సంపాదకుడు), శ్రీ మాకినేని బసవపున్నయ్య, శ్రీ మొహిత్ సేన్, శ్రీ డియాల్ హక్, శ్రీ రామదాస్.

ఇంతకుముందు "న్యూఏజ్" వార పత్రిక సంపాదకవర్గ సభ్యులుగా శ్రీయుతులు అజయఘోష్, భూపేష్ గుప్త, పి. సి. జోషి (సంపాదకుడు) వుండేవారు. శ్రీ బి. టి. రణదివె లాగడకూడా మాసపత్రికకు సంపాదకుడుగానే వున్నారు.

ఇరాక్ తిరుగుబాటులో హతులు

బాగ్దాద్, మార్చి 14

క్రిందటి వారాంతాన మోసుల్ ప్రాంతంలో జరిగిన తిరుగుబాటులో దాదాపు 200 మంది చనిపోయారని, అనేకమంది గాయపడ్డారని బాగ్దాద్ పత్రిక "అల్ తవారా" నేడు ప్రకటించింది.

కమ్యూనిస్టులపై నాజర్ దాడి

లండన్, మార్చి 15

అరబ్ కమ్యూనిస్టు అల్పసంఖ్యాకవర్గం రక్తపాతంద్వారా "నియంతృత్వాన్ని" నెలకొల్పి జూస్తున్నట్లు డమాస్కస్‌లో ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ఆరోపించారు.

ఇక్కడ రేడియో ప్రసారంచేసిన ఈ వార్త ప్రకారం అనేక వేల మంది సిరియన్లు లెబనాన్ జాతీయులుహోజ్రైన సభలో ముందుగా అనుకోకుండా ఈ ప్రవంగం చేశారని తెలుస్తుంది.

"సామ్రాజ్యవాదులతో అరబ్ జాతీయులు జరుపుతూవచ్చినపోరాటం-తమ దేశాన్ని కమ్యూనిస్టుల చేత్తుల్లో పెట్టడానికి కారు" అని నాజర్ అన్నారు.

కమ్యూనిస్టులు దేశద్రోహులనీ, విదేశీ ఏజంట్లనీ, అరబ్ ప్రజల విముక్తి పోరాటాన్ని తమస్వార్థంకోసం వినియోగించుకో జూస్తున్నారనీ నాజర్ ఆరోపించారు.

కమ్యూనిస్టులు "దాస్యం - నిర్బంధ విధానం" గల పరిపాలనను నెలకొల్పతారనికూడా అన్నారు.

కమ్యూనిస్టులు తిన్న తమ్మపై తిప్పుకోడానికి యత్నించారనీ, కాని తాను వారి సిద్ధాంతాలను అంగీకరించడానికి ఒప్పుకోలేదనీ అందుచేత వారి సంగతి తనకు తెలుసుననీ అన్నారు.

ఇరాక్‌లో ప్రస్తుతమున్న కమ్యూనిస్టు నియంతృత్వాన్ని ఇరాక్ - అరబ్ ప్రజలు కలిసి ఓడించుతారనీ ఇతర దేశాలను, ఇతర సైన్యాలను ఓడించినట్లే దీనినికూడా ఓడించగలరనీ అన్నారు.

జులై 14 న ఇరాక్‌లో జరిగిన విప్లవానికి అసలు నాయకత్వం వహించిన 'పీపుడు', అబ్దెల్‌సలామ్ ఆరిఫ్ అనీ, ప్రభుత్వ వ్యతిరేక కుట్రచేసినందుకు ప్రస్తుతం ఇతనికి ఇరాక్ ప్రభుత్వం మరణశిక్ష విధించి జైలులో ఉంచిడనీ నాజర్ అన్నారు. బాగ్దాద్‌ను ఆరిఫ్ పట్టుకున్నతిరాతనే భూసీమ బాగ్దాద్‌వచ్చిపట్టు నాజర్ తెలియజేశారు.

సామ్రాజ్యవాదుల బంటు నూరిల్ సయీద్ కాలంలో కంటే ఇరాక్‌లో ఈవాడు ఇంకా క్రూర పరిపాలన సాగుతున్నట్లు నాజర్ ఖోర్కొన్నారు.

మోసుల్‌లో గతవారం జరిగిన తిరుగుబాటు ఈ "క్రూర పరిపాలనకు" వ్యతిరేకంగానే జరిగినట్లు నాజర్ అన్నారు.

"న్యూఏజ్" పత్రిక సంపాదకవర్గం

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 16

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం యిటీవల ఢిల్లీలో సమావేశమైనప్పుడు "న్యూఏజ్" వారపత్రిక, మాసపత్రికల నిర్వహణకై ఈ క్రింది వారితో సంపాదకవర్గాన్ని ఏర్పాటు చేసింది:

శ్రీ పి. సి. జోషి (వారపత్రిక ప్రధాన సంపాదకుడు), శ్రీ బి. టి. రణదివె (మాసపత్రిక ప్రధాన సంపాదకుడు), శ్రీ మాకినేని బసవపున్నయ్య, శ్రీ మొహిత్ సేన్, శ్రీ డియాల్ హక్, శ్రీ రామదాస్.

ఇంతకుముందు "న్యూఏజ్" వార పత్రిక సంపాదకవర్గ సభ్యులుగా శ్రీయుతులు అజయఘోష్, భూపేష్ గుప్త, పి. సి. జోషి (సంపాదకుడు) వుండేవారు. శ్రీ బి. టి. రణదివె లాగడకూడా మాసపత్రికకు సంపాదకుడుగానే వున్నారు.

పంజాబీ కమ్యూనిస్టు దినపత్రిక సంపాదకవర్గమంతా అరెస్టు

పత్రికా ప్రచురణను నిలిపి, ప్రజలకు వార్తలు అందకుండా చేయడానికి ప్రభుత్వం ఎత్తుగడ

న్యూఢిల్లీ, మార్చి 15

పంజాబీ కమ్యూనిస్టు దినపత్రిక "నయూ జమానా" సంపాదకుణ్ణీ, సంపాదకవర్గంలో పనిచేసే సభ్యులందరినీ అరెస్టు చేశారు. ఇలా చేస్తే ఆ పత్రికా ప్రచురణ నిలిచిపోతుందనీ, నేడు రాష్ట్రమంతటా పెల్లుబికిన జరుగుతున్న వైశాంగ సత్యాగ్రహ ఉద్యమానికి సంబంధించినవార్తలూ, పోలీసు తీవ్ర నిర్బంధవిధానానికి సంబంధించిన వార్తలూ ప్రజలకు తెలియకుండా చేయవచ్చునని ప్రభుత్వం భావించింది.

ఈ విషయాన్ని నేడిక్కడ పత్రికాగోష్టిలో శ్రీ ఎ. కె. గోపాలన్ తెలియజేశారు. (వి. వి.)

ఐక్యఅరబ్ రిపబ్లిక్ కు ఇరాక్ హెచ్చరిక

బాగ్దాద్, మార్చి 15

అల్లకల్లోలం కల్గించే వుద్దేశంతో సిరియా సరిహద్దు తెగలవారు ఇరాక్‌లో జొరబడుతున్నారనీ, ఈ చర్యలను వెంటనే ఆపుజేయాలనీ ఇరాక్ విదేశాంగ శాఖ నేడు ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు ఒక హెచ్చరిక చేసింది.

ఇటీవల ఉత్తర ఇరాక్ తిరుగుబాటు సందర్భంలో ఒక సిరియా గ్రామంపైకి విమాన దాడిచేసినట్లు ఐక్యరిపబ్లిక్ చేసిన ఆరోపణలకు ఎట్టి ఆధారమూలేదని ఈ ప్రకటనలో ఇరాక్ విదేశాంగశాఖ పేర్కొంది.

గతవారం ఐక్య అరబ్ రిపబ్లిక్ ఇటు వంటి అసమ్మతిని ఇరాక్‌లో తెలియజేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇరాక్‌లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జరుగుతున్న శత్రు చర్యలలో ఈ ఆరోపణలు ఒక భాగమేనని ఇరాక్ విదేశాంగ శాఖ స్పష్టంచేసింది.

ముందు ఆందోళన విరమించాలంటు పంజాబు ప్రభుత్వ మంత్రి కోర్కె

చండీగఢ్, మార్చి 15

ఇక్కడ వ్యతిరేకంగా సాగిస్తున్న ఆందోళనను కమ్యూనిస్టులు విరమించిన పక్షంలో వారితో రైతుల కోర్కెలను గురించి చర్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని నేడిక్కడ పంజాబు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికల వారితో అన్నారు.

ఈ వేళ వుదయం అఖిలభారత కిసాన్ సభాధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్ ఢిల్లీలో పత్రికాగోష్టిలో చేసిన ప్రకటనపై పంజాబు ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్యానించుతూ పైవిధంగా అన్నారు.

ఆందోళన విరమించిన పక్షంలో రైతుల కోర్కెలను గురించి చర్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని నేడిక్కడ పంజాబు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికల వారితో అన్నారు.

ఈ వేళ వుదయం అఖిలభారత కిసాన్ సభాధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్ ఢిల్లీలో పత్రికాగోష్టిలో చేసిన ప్రకటనపై పంజాబు ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్యానించుతూ పైవిధంగా అన్నారు.

ఆందోళన విరమించిన పక్షంలో రైతుల కోర్కెలను గురించి చర్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని నేడిక్కడ పంజాబు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికల వారితో అన్నారు.

ఆందోళన విరమించిన పక్షంలో రైతుల కోర్కెలను గురించి చర్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని నేడిక్కడ పంజాబు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికల వారితో అన్నారు.

హిందీ ప్రాంత శాసనసభ్యుల విజ్ఞప్తి

చండీగఢ్, మార్చి 14

పంజాబ్‌లోని పశ్చిమ యమునా కాలువ ప్రాంతంలో అభివృద్ధి పన్నును విధించరాదని కోరుతూ 82 మంది శాసనసభ్యులు ముఖ్యమంత్రికీ, రాష్ట్ర గవర్నర్‌కూ మెమొరాండాలను సమర్పించారు. వీరిలో 19 మంది కాంగ్రెసు శాసనసభ్యులుకూడా వున్నారు.

ఈ శాసన సభ్యులంతా హిందీ ప్రాంతానికి చెందినవారే. హిందీ ప్రాంతంలో గల మొత్తం 68 గ్జురు శాసనసభ్యుల్లోను మెజారిటీ శాసన సభ్యులు మెమొరాండంపై సంతకాలు పెట్టారు.

పశ్చిమ యమునా కాలువ ప్రాంతంలో గత కొద్ది సంవత్సరాల్లోనూ 20 లక్షల రూపాయిల లాభం వచ్చింది గాబట్టి ఇంక ఆ ప్రాంతంలో అభివృద్ధిపన్నును విధించడం అన్యాయం కాగలదని వారు ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

సంతకం చేసినవారిలో హిందీ ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ వున్నారు.

సైన్సు క్లబ్ ఉద్యమం

సభ్యులుగా పదివేల మందికి పైగా శాస్త్ర విద్యార్థులు

న్యూఢిల్లీ, మార్చి 15

భారతదేశంలో శాస్త్రీయ వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో స్థాపించబడిన సైన్సుక్లబ్ ఉద్యమంలో ఇప్పటికి పదివేలకు పైగా శాస్త్ర విద్యార్థులు సభ్యులుగా చేరారు.

అఖిల భారత సెకండరీ విద్యామండలి వారు ఈ ఉద్యమం ప్రారంభించిన. ఇప్పటికి 18 రాష్ట్రాలకూ, మూడు కేంద్రపాలిత ప్రాంతాలకూ వ్యాపించింది. ఇప్పుడు దేశంలోని వివిధ సంస్థలలో 321 సైన్స క్లబ్‌లు పని చేస్తున్నాయి.

రామరాజుపల్లె అగ్నిబాధితులు

కడప, మార్చి 15

కడపజిల్లాలోని రామరాజు పల్లెలో అగ్నిప్రమాదానికి గురైన కుటుంబాలు ఇండ్లు వేసుకొనేందుకు ప్రభుత్వం వెంటనే సహాయంచేయాలని తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యస్. ఈశ్వరరెడ్డిగారు కలెక్టరుకు మహజరు అందజేశారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వద్దనుంచి రిపోర్టు అందిన వెంటనే కుటుంబానికి రు 80 లచొప్పున వెంటనే పంపకం చేస్తామని తహశీల్దారు చెప్పారు.

ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ భానిమమ్మ, ఇరాక్ కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా

బాగ్దాద్, మార్చి 15

ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ భానిమమ్మ, ఇరాక్ కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నేడు హెచ్చరికలు చేశారు.

ఇరాక్ విద్యార్థులు ప్రదర్శనలు జరిపినట్లు రాయిటర్ వార్తలు తెలిపాయి. బాగ్దాద్ యూనివర్సిటీని నేడు మూసివేశారనీ, వేలాదివిద్యార్థులు ఈ ప్రదర్శనలలో పాల్గొన్నారనీ ఈ వార్తాసంస్థ తెలియజేసింది.

హైదరాబాద్ విశేషాలు

హైదరాబాదు, మార్చి 15

ఇంజనీర్లకు పింఛను మజ్దూరు సభ అధ్వర్యంలో నడుస్తున్న 'వర్క్‌మెన్ ఎంప్లాయీస్ యూనియన్' ఈనెల 12 న సమావేశమై యూనియన్ నాయకత్వం అనుసరిస్తూ ఉన్న "ప్రజావ్యతిరేక, విచ్ఛిన్నకర విధానాలను" ఖండిస్తూ, యే ఎంప్లాయీస్ యూనియన్ సంస్థకుకూడా తమ యూనియనును అనుబంధంచకూడదని తీర్మానించారు.

సంఘ అధ్యక్షుడుగా శ్రీ పి. శంకర్ రావు బిల్కుర్తినూ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ అమరనాథ్ బన్మల్ ను ఎన్నుకొన్నారు. శ్రీ పి. మారిదాస్ సత్యానంద్‌లను ఉపాధ్యక్షులుగానూ, శ్రీ మరీ ప్రుడీస్ సంయుక్త కార్యదర్శిగానూ ఎన్నుకియ్యారు.

కొత్తగా ఎన్నుకియిన యూనియన్ కార్యనిర్వాహక వర్గం కార్మికవర్గ ఐక్యతకై పాటుపడవలసిందిగా గతంలో యూనియన్ నాయకులుగా పనిచేసినవారికి విజ్ఞప్తి చేశారు.

♦

న్యాసాలాండ్ దక్షిణ రాష్ట్రంలోని ఒక జిల్లాలో యింకా అరెస్టులు సాగుతున్నట్లు వార్తలు.

♦

నేపాల్ కాంగ్రెసు పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో యింతవరకు 27 సీట్లు గెల్చుకున్నది.

వైలుకింపపడి ఆత్మహత్య

నెల్లూరు ఆహారాందోళనలో కాల్పులకు గురైన వ్యక్తి

నెల్లూరు, మార్చి 15

నెల్లూరు లెవీకి కాల్పులకు గురైన శ్రీ అరవ నరసింహం మతిభ్రమట దళలో ఈనెల 13వ లేదీ ట్రైలుకింపడి మరణించారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. బ్రహ్మచారి.

రూపాయికి రెండు శేర్లు బియ్యం అమ్మించాలని డిసెంబరులో నెల్లూరులో జరిగిన పెద్ద నుష్యమం సందర్భంలో పోలీసులు రుపాటులు కాల్పులకు ఒకరు మరణించడం, పలువురు గాయపడడం పాఠకులకు విదితమే.

ఆనాడు తుపాకి కాల్పులకు గురుఅయిన వారిలో శ్రీ అరవ నరసింహం ఒకరు. ఆయన తన ఆనాటినుండి మతిభ్రమణం యేర్పడి పిచ్చిపిచ్చిగా మాట్లాడడం జరిగింది. ఒకనాడు తనకు తానే పోలీసు స్టేషనుకు పోయి తనను అరెస్టు చేయవలసిందిగా పోలీసులను కోరడట. తుదకు ఈనెల 18 వ తేదీ వుదయం నెల్లూరులో గూడూరునుండి విజయవాడ వెళ్ళు రైలుక్రింపడి మరణించారు.

భారతదేశపు రికార్డు:

మొట్టమొదటసారిగా స్వదేశీ ధాతు ఎత్తున ఎలక్ట్రికల్ ఆపరేషన్‌లో నిమిత్తం లేకుండా ఢిల్లీ విమానాశ్రయంవద్ద 24'—10" వెడల్పు 25'—6" ఎత్తుగల రోలింగ్ షట్టర్లు నెలకొల్పి భారత దేశంలోనే రికార్డుసృష్టించారు. ఈ విజయానికి ప్రధాన మూలకారణం స్వదేశీవారి స్ప్రింగు గుణం మరియు 2½"పిచ్ లేతలు. స్వదేశీ స్ప్రింగులు ఒరిజినల్ ఫాసిన్‌మేక్ స్ప్రింగ్ స్టీల్ వైరులనుండి తయారుచేయబడినవి.

Where there's SWASTIK there's Protection

తయారు చేయబడినవి

ఆఫ్‌సీల్ రోలింగ్ షట్టర్లు-వర్టికల్ రోలింగ్ షట్టర్లు-గేర్ & ఎలక్ట్రికల్లీ ఆపరేటెడ్ రోలింగ్ షట్టర్లు-ఎయిర్ వెంటిలేటెడ్ రోలింగ్ గ్రిల్స్ - కొలాప్సిబుల్ గెట్స్-నూతన రకముల షట్టర్ గేట్లు మొదలగునవి.

SWASTIK ROLLING SHUTTERS & ENGINEERING WORKS

ఆంధ్ర రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

ప్రశస్తమైన రిక్షేషణ.. పసోహారమైన ఆదరకములు ఆదరణీయమైన రంగులు పాకర్షిత్ ప్లేనింగ్.. నాణ్యమైన నూలు.

అందుచే మీరు SRM బట్టలనే ఎన్నుకొంటారు.

ఈ దిగువ రూములలో లభించును: మల్లులు పాప్లిన్‌లు వాయిల్స్ పూర్తి వాయిల్స్ లినెన్ కేంబ్రిక్ మరియు చేతి రుమాళ్లు.

* ఫ్లాపముముంకోడి ఎత్తి ఒక్కరికి నచ్చే SRM బట్టలు దొరుకుతున్నాయి!

శ్రీ రామ్ మిల్స్ లిమిటెడ్ పెద్దనాయక్ రోడ్డు, బొంబాయి 13

పింగళి నామ సంవత్సర
చాంద్రమాన ఫాల్గుణమాసం
శుక్ల అష్టమి తే. 5-8
మృగశిర రా. 11-52